# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్ 17.04.2025 | 24 క్యారెట్లు 93,457.00 | కిలో వెండి 1,09,899.00 | 38 °C | సంపుటి:3 | సంచిక:166

www.vishalabharati.com


## తదుపరి సీజేఐగా
# జస్టిస్ గవాయ్

- కేంద్రానికి సీజేఐ ఖన్నా సిఫారసు
- మే 14న బాధ్యతల స్వీకరణ
- ఆరు నెలలకుపైగా పదవిలో..

విశాలభారతి, నేషనల్ బ్యూరో:



తదుపరి భారత ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ)గా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ పేరును సీజేఐ సంజీవ్ ఖన్నా బుధవారం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. సంజీవ్ ఖన్నా తర్వాత సుప్రీంకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ గవాయ్. మే 13న సీజేఐ ఖన్నా పదవీ విరమణ చేయనుండగా 52వ సీజేఐగా జస్టిస్ గవాయ్ మే 14న పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. 2019 మే 24న సుప్రీంకోర్టుకు

..మిగతా 4 లో

# చెట్ల నరికివేతకు అనుమతులున్నాయా?
## ఆ 100 ఎకరాలను పునరుద్ధరిస్తారా.. లేక జైలుకెళ్తారా..?

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వంపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. "కంచగచ్చిబౌలిలోని వందెకరాలను పునరుద్ధరిస్తారా? లేక జైలుకెళతారా?" అని ప్రశ్నించింది. చెట్ల నరికివేతను సమర్థించుకోవద్దని హెచ్చరించింది. కంచ గచ్చిబౌలిలో చెట్ల నరికివేతకు అనుమతి తీసుకున్నారా? లేదా? అనే ప్రశ్నకు సూటిగా జవాబివ్వాలని నిలదీసింది. "మీరు పెద్దఎత్తున చెట్లను కొట్టివేస్తే.. ఆవాసం కోసం జంతువులు పరుగులు తీశాయి. వాటిని వీధికుక్కలు తరిమాయి. దీనికి సంబంధించిన వీడియోలు చూసి మాకెంతో ఆందోళన కలిగింది" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. "పర్యావరణ పరిరక్షణ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. అభివృద్ధికి, పర్యావరణానికి మధ్య సమతౌల్యం అవసరం. ఇష్టమొచ్చినట్టు పర్యావరణాన్ని ధ్వంసం చేస్తామంటే ఊరుకునేది లేదు. ఆ వందెకరాలనూ ఎలా పునరుద్ధరిస్తారో చెప్పండి. లేదంటే జైలుకెళ్లేందుకు సీఎస్ సహా అధికారులు సిద్ధంగా ఉండాలి. అక్కడే కొలను దగ్గర ఆరు నెలల్లో తాత్కాలికంగా జైలు నిర్మించి అందరినీ అందులో ఉంచుతాం" అంటూ తీవ్రస్థాయిలో మండిపడింది.

- సీఎస్ సహా అధికారులంతా సిద్ధంగా ఉండండి
- నాలుగు వారాల్లో సంబంధిత ప్రణాళికతో రావాలి
- పర్యావరణ విధ్వంసం జరిగితే చూస్తూ ఊరుకోం
- ఆ భూముల్లో బుల్డోజర్లు తొలగించారా..?
- మేం భూమి తాకట్టు, యాజమాన్యం హక్కుల జోలికెళ్లం
- వన్యప్రాణుల సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం
- తదుపరి విచారణ మే 15కు వాయిదా



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

హైదరాబాద్ కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిలో రాష్ట్ర ప్రభుత్వం చెట్లు కొట్టేసే అంశం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. దీంతో ఏప్రిల్ 3న సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సుమోటోగా విచారణకు స్వీకరించింది. ఈ అంశంపై సుప్రీం ఆదేశాల మేరకు.. 263 పేజీలతో కూడిన సుదీర్ఘ అఫిడవిట్‌ను తెలంగాణ ప్రభుత్వం సమర్పించింది. సుమోటో కేసుతోపాటే బీ ద చేంజ్ వెల్ఫేర్ సొసైటీ సైతం దాఖలు చేసిన పిటిషన్లపై బుధవారం జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది.



అమికస్ క్యూరీలు పరమేశ్వర్, గోపాల్ శంకర్ నారాయణ్, తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాదులు అభిషేక్ మను సింఘ్వి, మేనక గురుస్వామి,

..మిగతా 4 లో



# ఎర్రబెల్లి.. నిన్ను తరిమికొడతాం

- సాఫ్ట్‌గా ఉందని తక్కువ అంచనా వేయొద్దు
- నీకు అత్తాకోడళ్ల సిన్మా చూపిస్తా
- మేము అన్నీ గమనిస్తూనే ఉన్నాం
- సైలెంట్‌గా ఉన్నామని.. ఏదేదో మాట్లాడుతున్నారా..?
- కాంగ్రెస్‌లో ఉన్న ఎర్రబెల్లి కోవర్టులను ఏరిపారేస్తా
- లోకల్ బాడీ ఎన్నికల్లో ఎవరి దమ్మేందో చూసుకుందాం
- మాజీ మంత్రిపై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఫైర్

3 లో



# రూ.లక్షకు చేరువలో బంగారం

- సరికొత్త గరిష్టాలకు పసిడి, వెండి ధరలు
- ఒక్కరోజులోనే రూ. 1,650 పెరిగిన పసిడి ధర
- హైదరాబాద్‌లో 10 గ్రాములు రూ.97,700
- రూ.1 ,900 పెరిగిన కిలో వెండి ధర

విశాలభారతి, స్టేట్‌బ్యూరో:

పుత్తడి ధర బెంబేతెత్తిస్తున్నది. రోజు రోజుకు పసిడి ధర సరికొత్త గరిష్ఠాలను తాకుతున్నది. ఈ క్రమంలోనే బుధవారం మరోసారి ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరి.. తులానికి రూ.లక్షకు చేరువైంది. అమెరికాచైనా వాణిజ్య యుద్ధం రోజు రోజుకు ముదురుతున్నది. ప్రపంచవ్యాప్తంగా బంగారానికి డిమాండ్ పెరుగుతున్నది. ఈ క్రమంలో ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. బుధవారం దేశ రాజధాని ఢిల్లీలో 99.9 ప్యూరిటీ బంగారం ధర ఒకే రూ.1,650 పెరిగి తులానికి రూ.98,100 చేరింది. పుత్తడి ధర రూ.96,450 వద్ద

..మిగతా 3 లో

# గొర్రెల స్కామ్‌లో విచారణ వేగవంతం
## రంగంలోకి దిగిన ఈడీ అధికారులు

- పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్‌డైరెక్టర్‌పై విచారణ
- త్వరలో మరికొందరినీ విచారించే చాన్స్
- రూ.700 కోట్ల అవినీతి జరిగినట్లు ఆరోపణలు

బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన గొర్రెల పంపిణీ స్కామ్ కేసులో మళ్లీ కదలిక వచ్చింది. కేసులో విచారణను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ వేగవంతం చేసింది. పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బుధవారం ఈడీ విచారణకు హాజరుకానున్నారు. గొర్రెల స్కీమ్‌లో రూ. 700 కోట్లు అవినీతి జరిగిందంటూ ఏసీబీ కేసు నమోదు చేసింది.

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

గతంలోనే ఏసీబీ పలువురిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించింది. ఏసీబీ కేసు ఆధారంగా ఈడీ ఈసీఐఆర్ నమోదు చేసింది. ఇప్పటికే గొర్రెల స్కీంకు సంబంధించిన పూర్తి వివరాలు ఈడీ అధికారులు తెప్పించుకున్నారు. కాగా ఇవాళ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌ను అధికారులు విచారించనున్నారు. గొర్రెల పంపిణీ విధివిధానాలతో పాటు ప్రభుత్వ నిధుల చెల్లింపునకు సంబంధించిన వివరాలను సేకరించనున్నారు. గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన అక్రమాలను మనీ లాండరింగ్ కేసుగా ఈడీ విచారణకు స్వీకరించింది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన గొర్రెల పంపిణీ పథకంలో

..మిగతా 3 లో



# చరిత్ర సృష్టించిన సింగరేణి సంస్థ

- ఒడిశాలోని సింగరేణి గని తెలంగాణకే గర్వకారణం
- బొగ్గు ఉత్పత్తిని వర్చువల్‌గా ప్రారంభించిన భట్టి

3 లో

# రాష్ట్రానికి రూ.27 వేల కోట్ల పెట్టుబడులు

- 5,600 మెగావాట్ల హరిత ఇంధన ప్లాంట్లు
- రెండు సంస్థలతో రెడ్కో ఒప్పందం
- 2035 నాటికి 40 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాష్ట్రంలో 2035 నాటికి 40 వేల మెగావాట్ల హరిత ఇంధనం (గ్రీన్ పవర్) ఉత్పత్తి లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ ప్రణాళిక

..మిగతా 3 లో





# చిక్కుల్లో ఐఏఎస్ స్మితా సబర్వాల్

- కొంప ముంచిన 'గిబ్లీ ఫోటో' రీ ట్వీట్..
- స్మితా సబర్వాల్‌కు పోలీసుల నోటీసులు

3 లో



# జపాన్‌లో సీఎం రేవంత్ టీమ్

- స్వాగతం పలికిన భారత రాయబారి శిబు జార్జ్
- నేడు వివిధ సంస్థలతో పెట్టుబడులపై చర్చలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రైజింగ్ బృందం జపాన్ కు చేరుకుంది. ఏప్రిల్ 16న టోక్యోలోని 100 ఏళ్ల నాటి ఇండియా హౌస్‌లో భారత రాయబారి శిబు జార్జ్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం బృందానికి విందు

..మిగతా 3 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం,
17.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


### చైనాపై అమెరికా సుంకాలు 245 శాతం

## తగ్గేదేలే అంటున్న డొనాల్డ్ ట్రంప్

## తారస్థాయికి చేరిన వాణిజ్య యుద్ధం



**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** ప్రపంచంలోని రెండు అతి పెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య యుద్ధం తారస్థాయికి చేరింది. చైనా ఎగుమతులపై ఏకంగా 245 శాతం సుంకాలను అమెరికా విధించింది. అమెరికాకు చెందిన బోయింగ్ కంపెనీ విమానాల ఆర్డర్లను తీసుకోవద్దని తమ కంపెనీలను చైనా ఆదేశించడంతోపాటు కీలకమైన ఖనిజాల ఎగుమతిని నిలిపేయడమే దీనికి కారణమని తెలుస్తోంది. 'అత్యంత కీలకమైన, అరుదైన ఖనిజాల ఎగుమతిని చైనా నిలిపేయడంవల్ల జాతీయ భద్రతకు ఎదురయ్యే సవాళ్లపై పరిశోధన జరపడానికి ఉద్దేశించిన కార్యనిర్వాహక ఉత్తర్వుపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేశారు.

SHANTASRIRAM
CONSTRUCTIONS
WHERE TRUST IS A TRADITION



## చైనాపై అమెరికా సుంకాలు 245 శాతం

విశాలభారతి, నేషనల్ బ్యూరో: ప్రపంచంలోని రెండు అతి పెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య యుద్ధం తారస్థాయికి చేరింది. చైనా ఎగుమతులపై ఏకంగా 245 శాతం సుంకాలను అమెరికా విధించింది. అమెరికాకు చెందిన బోయింగ్ కంపెనీ విమానాల ఆర్డర్లను తీసుకోవద్దని తమ కంపెనీలను చైనా ఆదేశించడంతోపాటు కీలకమైన ఖనిజాల ఎగుమతిని నిలిపేయడమే దీనికి కారణమని తెలుస్తోంది. 'అత్యంత కీలకమైన, అరుదైన ఖనిజాల ఎగుమతిని చైనా నిలిపేయడంవల్ల జాతీయ భద్రతకు ఎదురయ్యే సవాళ్లపై పరిశోధన జరపడానికి ఉద్దేశించిన కార్యనిర్వాహక ఉత్తర్వుపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేశారు. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తొలి రోజు నుంచే 'అమెరికా ఫస్ట్ ట్రేడ్ పాలసీ'కి అనుగుణంగా 'మేక్ అమెరికా ఎకానమీ గ్రేట్ ఎగైన్' కోసం ఆయన పని చేస్తున్నారు. 75కు పైగా దేశాలు కొత్త వాణిజ్య ఒప్పందాల కోసం ఇప్పటికే మమ్మల్ని సంప్రదించాయి. అందుకే సుంకాలను ప్రస్తుతానికి నిలిపేశాం. ఒక్క చైనాపై తప్ప' అని మంగళవారం శ్వేతసౌధం విడుదల చేసిన వాస్తవ పత్రం వెల్లడించింది. అమెరికాకు ఎగుమతి చేసే ఉత్పత్తులపై చైనా ప్రస్తుతం 245 శాతం సుంకాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆ పత్రం వివరించింది. గతంలో అమెరికా ఉత్పత్తులపై 84 శాతం సుంకాలను విధించిన చైనా.. శుక్రవారం వాటిని 125 శాతానికి పెంచింది.

# గొర్రెల స్కామ్‌లో విచారణ వేగవంతం

తరువాయి భాగం

చోటుచేసుకున్న అక్రమాలపై ఏసీబీ విచారణ చేస్తున్న సంగతి తెలిసిందే. గొర్రెల కొనుగోళ్ల పేరిట రూ.700 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపణలు వస్తున్నాయి. ఈ కేసులో పెద్దఎత్తున డబ్బు చేతులు మారడం, ఇతర రాష్ట్రాలకూ లింకు ఉండడంతో ఈడీ రంగంలోకి దిగింది. పథకానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వాలంటూ ఇప్పటికే గొర్రెలు, మేకల అభివృద్ధి సమాఖ్యకు హైదరాబాద్‌లోని ఈడీ జోనల్ కార్యాలయం లేఖ రాసింది. జిల్లాల వారీగా లబ్ధిదారుల వివరాలు, అడ్రస్, కాంటాక్ట్ సెల్ నంబర్లు, బ్యాంకు ఖాతా నంబరు, బ్యాంకు పేరు, బ్రాంచి పేరు తదితర వివరాలను ఇవ్వాలని కోరింది. జిల్లాలవారీగా లబ్ధిదారులకు గొర్రెలు అమ్మిన యజమానుల పూర్తి వివరాలు కూడా సమర్పించాలని స్పష్టం చేసింది. గొర్రెలు, మేకల సహకార అభివృద్ధి సంస్థకు సంబంధించిన ఏ బ్యాంకు ఖాతా నుంచి నిధులు బదిలీ చేశారు.. బ్యాంకు బ్రాంచి వివరాలు ఏమిటి.. జిల్లాలవారీగా లబ్ధిదారులు తమ వాటా ధనాన్ని ఏ బ్యాంకు ఖాతా నుంచి ఏ బ్యాంకు ఖాతాకు జమ చేశారు.. ట్రాన్స్‌పోర్టు ఏజెన్సీలు, రవాణా చేసిన వాహనాలు, గొర్రెల యూనిట్ల వివరాలు ఇవ్వాలని కోరింది.



# రూ.లక్షకు చేరువలో బంగారం

తరువాయి భాగం

ఉండేదని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. మరో వైపు 99.5 ప్యూరిటీ గోల్డ్ ధర సైతం రూ.1,650 పెరిగి తులానికి రూ.97,650కి పెరిగి గరిష్ఠానికి చేరుకుంది. అదే సమయంలో వెండి ధర సైతం రూ.1,900 పెరగడంతో కిలో రూ.99,400కి పెరిగింది. ప్రపంచ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ఔన్స్‌కు రికార్డు స్థాయిలో 3,318 డాలర్లు చేరింది. ఆ తర్వాత స్వల్పంగా తగ్గి 3,299.99 డాలర్లకు పతనమైంది. అమెరికా, చైనా మధ్య సుంకాల యుద్ధం నడుస్తున్నది. ఈ క్రమంలో బంగారం ధర పెరుగుతోందని కొటక్ సెక్యూరిటీస్లోని ఏవీపీ కమోడిటీ రీసెర్చ్ కైనత్ చైన్వాలా తెలిపాడు. బుధవారం అమెరికా చైనా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలను 254 శాతానికి పెంచింది. ఈ క్రమంలో మార్కెట్‌పై మరింత ఒత్తిడి పడింది. అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చింతన్ మెహతా మాట్లాడుతూ.. అమెరికా డాలర్ ఇండెక్స్ 100 మార్కు కంటే దిగువకు పడిపోవడంతో, మూడేళ్ల కనిష్ఠానికి చేరుకోవడంతో బంగారం ధరలు రికార్డు స్థాయిలో గరిష్ఠాలను తాకుతున్నాయన్నారు. వడ్డీ రేట్లు తగ్గింపు అంచనాలు పెరగడం, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ ప్రసంగాన్ని పెట్టుబడిదారులు నిశితంగా గమనిస్తున్నారని.. ఈ క్రమంలో బంగారం ధర పెరుగుతోందని పేర్కొన్నారు. మరో వైపు ఆసియా మార్కెట్‌లో స్పాట్ సిల్వర్ దాదాపు 2శాతం పెరిగి 32.86 డాలర్లకు చేరుకుంది.

# చరిత్ర సృష్టించిన సింగరేణి సంస్థ

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణలో బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించిన సింగరేణి సంస్థ ఒడిసాలోని నైనీ ప్రాజెక్ట్ ద్వారా విశ్వవ్యాప్త విస్తరణ వైపు పరుగుల తీస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఒడిసా రాష్ట్రం అంగూల్ జిల్లాలోని నైనీ గనిలో బొగ్గు ఉత్పత్తిని ఆయన వర్చువల్‌గా ప్రాంభించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ సింగరేణి సంస్థ 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో బొగ్గు గనిని ప్రారంభించడం సువర్ణ అధ్యాయమని తెలిపారు. నైనీ బ్లాక్ సింగరేణికి కేటాయించి తొమ్మిదేళ్లయినా అనుమతుల్లో జాప్యంతో ప్రారంభం ఆలస్యమైందన్నారు ఏడాది క్రితం రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం కొలువుదీరిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి, తాను కేంద్ర బొగ్గు శాఖమంత్రిని పలుమార్లు కలిసి పూర్తి అనుమతులు తీసుకుని ఏడాదిలోనే నైనీ బ్లాక్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. సహకరించిన కేంద్ర బొగ్గు శాఖమంత్రి కిషన్‌రెడ్డికి, కేంద్ర మంత్రి ధర్మేంద్రప్రధాన్, ఒడిసా సీఎం మోహన్‌చరణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సింగరేణి సీఎండీ బలరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.



# జపాన్‌లో సీఎం రేవంత్ టీమ్

తరువాయి భాగం

ఏర్పాటు చేశారు . డీఎంకే ఎంపి కనిమొళి , కాంగ్రెస్ ఎంపి కె. రఘువీర్ రెడ్డి, మాజీ మంత్రిఎంపి నెపోలియన్ , పలువురు అధికారులు ఈ విందులో పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఏప్రిల్ 22 వరకు జపాన్ లో పర్యటించనున్నారు. టోక్యో, ఒసాకా, హిరోషిమా, మౌంట్ ఫుజి ప్రాంతాల్లో సీఎం రేవంత్ బృందం పర్యటించనుంది. ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో 2025లో తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా జపాన్‌లోని ప్రముఖ కంపెనీలు, పారిశ్రామికవేత్తలతో సమావేశాలు నిర్వహించి.. రాష్ట్రంలో పెట్టుబడులు, సాంకేతిక సహకారంపై చర్చలు జరపనున్నారు. బుధవారం నారిటా ఎయిర్‌పోర్ట్‌లో రేవంత్ టీం సభ్యులు దిగుతారు. తొలిరోజు భారత రాయబారితో సమావేశం అవుతారు. 17న ఉదయం సోనీ గ్రూప్, జెట్రో, జపాన్ బయో ఇండస్ట్రీ అసోసియేషన్‌తో సమావేశమవుతారు. సాయంత్రం తోషిబా ఫ్యాక్టరీని సందర్శిస్తారు. 18న టోక్యోలో గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తారు. అనంతరం టోక్యో గవర్నర్‌తో భేటీ అవుతారు. టయోటా, ఐసిన్, ఎన్టీటీ సీఈవోలతో చర్చలు జరుపుతారు. సుమిదా రివర్ ఫ్రంట్‌ను కూడా సందర్శిస్తారు. 19న మౌంట్ ఫుజి, అరకురయామా పార్క్‌లను సందర్శించి, ఒసాకాకు బయల్దేరుతారు. 20న కిటాక్యూష మేయర్‌తో సమావేశమవుతారు.





# ఎర్రబెల్లి.. నిన్ను తరిమికొడతాం

## సాఫ్ట్‌గా ఉందని తక్కువ అంచనా వేయొద్దు

- నీకు అత్తాకోడళ్ల సిన్మా చూపిస్తా
- మేము అన్నీ గమనిస్తూనే ఉన్నాం
- సైలెంట్‌గా ఉన్నామని.. ఏదేదో మాట్లాడుతున్నారా..?
- సమయం వచ్చినప్పుడు రియాక్ట్ అవుతా
- కాంగ్రెస్‌లో ఉన్న ఎర్రబెల్లి కోవర్టులను ఏరిపారేస్తా
- లోకల్ బాడీ ఎన్నికల్లో ఎవరి దమ్మేందో చూసుకుందాం
- మాజీ మంత్రిపై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఫైర్

విశాలభారతి, స్టేట్‌బ్యూరో:

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. చిన్న అమ్మాయి, సాఫ్ట్‌గా ఉంది అనుకొని నన్ను తక్కువంచనా వేయవద్దని హెచ్చరించారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. తాను ప్రతిదీ గమనిస్తూనే ఉన్నానని, సమయం వచ్చినప్పుడు ఎలా రియాక్ట్ అవ్వాలో అలా రియాక్ట్ అవుతానని అన్నారు. తాము ఏం అనట్లేదని మాటిమాటికి అత్తాకోడళ్లు అనుకుంటూ ఏదేదో మాట్లాడుతున్నారా ? అంటూ మండిపడ్డారు. మీకు అంతా ఇంట్రెస్ట్ ఉంటే అత్తాకోడళ్ళ సినిమా, సీరియల్ చూపిస్తా. ఇంకోసారి అత్తకోడళ్ళు అని మాట్లాడితే మర్యాదగా ఉండదు.. అందరికీ కుటుంబాలు ఉన్నాయి. మిమ్మల్ని శివార్ల దాకా ఉరికించే బాధ్యత మాదే అంటూ వ్యాఖ్యానించారు.

పాలకుర్తిని దోచుకుంది, దాచుకుంది బీఆర్ఎస్, మాజీ మంత్రి ఎర్రబెల్లి కాదా? బీఆర్ఎస్ నేతలు భూ కబ్జాలు, దందాలు చేసి ప్రజలు సొమ్ము దోచుకున్నారు. మీ ఇండ్లలో పెళ్ళాలు.. బిడ్డలు.. అత్తకోడలు లేరా? మా ఇంట్లోనే ఎందుకు తొంగిచూస్తున్నారు. మేంఅడోళ్ళం కాదు... ఆడపులులం. అత్తకోడళ్ళు పార్టీ కాపాడుకుంటూ పాలకుర్తిని అభివృద్ధి చేస్తున్నారు. పాలకుర్తి ని వదిలేపెట్టి వెళ్లను ... నీ అంతా చూసే పోతా. మా కాంగ్రెస్ నేతల పావుగా వాడుకుంటున్న వారి అంతు కూడా చూస్తా. గెలిచినప్పటి నుంచి మమ్మల్ని ఏడిపిస్తున్నారు... తప్పకుండా గుణపాఠం చెప్తా. కోవర్టులను ఏరిపారేస్తాం. ఎమ్మెల్యేగా గెలిచాక పాలకుర్తికి చాలా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నాం. హైదరాబాద్ వెళ్లి ఫ్యామిలీతో కాకుండా నిధుల కోసం సీఎంను పదే పదే కలుస్తాను. అభివృద్ధి కాకుండా పచ్చ కామెర్లు ఉన్నవాళ్లకు అంతా పచ్చకామెర్ల లాగానే కనిపిస్తుంది అని ఎర్రబెల్లికి మాస్ వార్నింగ్ ఇచ్చారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. ఇప్పటికే పాలకుర్తిలో కాంగ్రెస్ సత్తా ఏంటో చూపించామని వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో ఎవరి దమ్ము ఏంటో చూసుకుందామని సవాల్ విసిరారు.

తెలంగాణలో మళ్లీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి విషయంలో తనకు విజన్ ఉందని అన్నారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా అనుకున్న సమయంలో పనులు జరుగుతాయని చెప్పారు. మరోసారి అత్తాకోడళ్లు అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే మర్యాదగా ఉండదని హెచ్చరించారు. మాజీ మంత్రి దయాకర్ రావు వయసుతో పాటూ హుందాతనాన్ని కాపాడుకోవాలని హితవు పలికారు. ఏడాది పాలనకే ఇంత ఫ్రస్టేషన్ వస్తే కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే ఏం అయితారో, ఆరోగ్యాలు చూసుకోవాలంటూ షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇదిలా ఉంటే ఎర్రబెల్లి దయాకర్ నిన్న ఓ సమావేశంలో మాట్లాడుతూ యశస్విని రెడ్డిపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు కురిపించిన సంగతి తెలిసిందే.

### ఎర్రబెల్లిని మళ్లీ ఓడిస్తాం

**నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఝాన్సీ రెడ్డి**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలో బీఆర్ఎస్ నేతలకు నిద్ర పట్టడం లేదని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఝాన్సీ రెడ్డి ఎద్దేవా చేశారు. ఎర్రబెల్లి దయాకర్ రావు ఓటమితో పాలకుర్తిలో ప్రజలకు స్వతంత్రం వచ్చినట్టుందని వ్యాఖ్యానించారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఓడించడం ఖాయమని చెప్పారు. దయాకర్ రావును మళ్లీ చిత్తుచిత్తుగా ఓడిస్తామని హెచ్చరించారు. ఆయన పాలకుర్తిలో దోచుకొని ఆస్తులను అమెరికాలో దాచిపెట్టాడని విమర్శించారు. పైగా కుటుంబ వ్యవహారాల్లో మహిళలపై దయాకర్‌రావు చేసిన వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నువ్వు తయారుచేసిన కోవర్టులందరి అంతు చూస్తామని, నీవు వేసిన పావలా పనిచేస్తున్న వారినీ వదిలిపెట్టమని హెచ్చరించారు. సమావేశంలో బ్లాక్ అధ్యక్షులు, వివిధ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిక్కుల్లో ఐఏఎస్ స్మితా సబర్వాల్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ సీనియర్ ఐఏఎస్, రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సభర్వాల్ చిక్కుల్లో పడ్డారు ఏఐ ఆధారిత గిబ్లీ ఫోటో ఆమెకు కొత్త తలనొప్పిని తెచ్చిపెట్టింది. గిబ్లీ ఫోటోను ఆమె ట్విట్టర్ ఎక్స్‌లో రీట్వీట్ చేయగా.. తెలంగాణ పోలీసులు ఆమెకు నోటీసులు ఇచ్చారు. కంచ గచ్చిబౌలి భూముల వివాదంలో ఫేక్ ప్రచారం చేశారంటూ ఆమెకు నోటీసులు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే.. గత కొన్ని రోజులుగా కంచ గచ్చిబౌలి భూముల వివాదం జరుగుతున్న సంగతి తెలిసిందే. దాదాపు 400 ఎకరాల్లో ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపట్టాలని భావించగా.. అవి హెచ్‌సీయూ భూములని విద్యార్థులు ఆందోళన చేశారు. అది అటవీ భూమి అని అక్కడ అరుదైన వృక్ష సంపద, జంతువులు ఉన్నాయంటూ పర్యావరణ వేత్తలు కూడా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు. దీంతో సుప్రీం కోర్టు కలుగజేసుకొని ఎటువంటి పనులు చేపట్టవద్దంటూ స్టేటస్ కో విధించింది.

ఇక కంచ గచ్చిబౌలిలో బుల్డోజర్లతో విధ్వంసం సృష్టిస్తున్నారంటూ కొన్ని ఫోటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి. అక్కడ పర్యావరణ విధ్వంసం, జంతుజాలం ఆవాసం కోల్పోయాయని నెటిజన్లు రకరకాల వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేశారు. దీనిపై తెలంగాణ ప్రభుత్వం సీరియస్ అయ్యింది. రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు కొందరు ఏఐ వీడియోలు, ఫోటో ద్వారా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారని మండిపడింది. వీరి వెనక ప్రతిపక్ష పార్టీలకు చెందిన పెద్దలు ఉన్నారని ఆరోపించింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన వాటిలో చాలా వరకు ఫేక్, ఏఐ ఆధారిత ప్రచారమే ఉందని సర్కార్ వెల్లడించటంతో తాము చేసిన పోస్టులను కొందరు నెజిటన్లు తొలగించారు. ఈ క్రమంలోనే కంచ గచ్చిబౌలి భూములపై తప్పుడు ప్రచారానికి పాల్పడ్డారంటూ కొన్ని యూట్యూబ్ చానళ్లు, న్యూస్ వెబ్ సైట్లతో పాటు పలువురు నెటిజన్లకు హైదరాబదాద్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో సోషల్ మీడియాలో కంచ గచ్చిబౌలికి సంబంధించిన గిబ్లీ ఇమేజ్‌ను రీపోస్ట్ చేసిన స్మితా స్మితా సబర్వాల్‌కు సైతం తాజాగా నోటీసులు జారీ చేశారు. మార్చి 31న 'హాయ్ హైదరాబాద్' అనే ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పోస్ట్ చేసిన ఒక గిబ్లీ చిత్రాన్ని స్మితా సబర్వాల్ రీట్వీట్ చేశారు. ఆ చిత్రంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ)లోని 'మష్రూమ్ రాక్' ముందు భారీ సంఖ్యలో బుల్డోజర్లు, వాటి ముందు గిబ్లీ శైలిలో నెమలి, జింక ఉన్నాయి. అయితే వైరల్ చిత్రం నకిలీదని పోలీసులు గుర్తించారు. దీంతో ఈ పోస్ట్‌ను రీట్వీట్ చేసినందుకు స్మితా సబర్వాల్‌కు బీఎన్ఎస్ఎస్ యాక్ట్ సెక్షన్ 179 కింద నోటీసులు జారీ చేసినట్లు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో మహ్మద్ హబీబుల్లా ఖాన్ తెలిపారు. అయితే ఈ నోటీసులపై ఆమె ఏవిధంగా స్పందిస్తారనేది ప్రస్తుతం ఉత్కంఠగా మారింది.

# రాష్ట్రానికి రూ.27 వేల కోట్ల పెట్టుబడులు

తరువాయి భాగం



అమలులో భాగంగా జనవరిలో క్లీన్ అండ్ గ్రీన్ పవర్ పాలసీని అందుబాటులోకి తెచ్చామన్నారు. దాంతో ప్రపంచ వ్యాప్తంగా కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నాయన్నారు. రాజేంద్రనగర్‌లోని తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి సమక్షంలో రూ.27 వేల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి రెడ్కోతో ఈకోరెన్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, జీపీఎస్ రెన్యూవబుల్స్ ఆర్యా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు ఒప్పందం చేసుకున్నాయి. ఈ సందర్భంగా భట్టి మాట్లాడారు. "సుమారు 5,600 మెగావాట్ల హరిత ఇంధన ప్లాంట్ల ఏర్పాటుకు ఈ రెండు కంపెనీలు ఒప్పందం చేసుకున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల దావోస్ పర్యటనకు వెళ్లినప్పుడు సన్ పెట్రో అనే కంపెనీ 3,400 మెగావాట్ల సామర్థ్యంతో పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి రూ.20వేల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి ఒప్పందం చేసుకుంది. అలాగే మేఘా కంపెనీ రూ.7,500 కోట్ల పెట్టుబడులతో రూ.1,500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ముందుకు వచ్చింది. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగి 17,162 మెగావాట్లకు చేరినా కోతలు లేకుండా సరఫరా చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ సంస్థల సర్వేల ప్రకారం రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 2035 నాటికి 31,809 మెగావాట్లకు పెరగనుంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రాన్ని కాలుష్యానికి దూరంగా ఉంచాలనే సంకల్పంతో క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులపై దృష్టి సారించాం. సరళమైన నిబంధనలతో అనేక కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నాయి. తాజాగా ఒప్పందం చేసుకున్న కంపెనీలు ప్రణాళికను రూపొందించుకొని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తిచేయాలి" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జీపీఎస్ రెన్యూవబుల్స్ ఆర్యా ఎండీ దీపక్ అగర్వాల్, ఈకోరెన్ ఎనర్జి సీఎండీ ప్రసాద్ యెర్నేని, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ జీఎం మజుందార్, రాష్ట్ర ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణభాస్కర్, దక్షిణ డిస్కం సీఎండీ ముషారఫ్, రెడ్కో ఎండీ అనిల తదితరులు పాల్గొన్నారు.



# రైతన్న మేలుకో ఆరోగ్యాన్ని కాపాడుకో భూమిని కాపాడు ఆరోగ్యాన్ని సంరక్షించు

సైదాపూర్, విశాలభారతి:

ఎల్కతుర్తి మండలం జీలుగుల గ్రామంలో బిసిఐ ఉత్తమ పత్తి యాజమాన్య పథకం డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ నిధి సహకారంతో నవక్రాంతి రైతు ఉత్పత్తి దారుల సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీసీఐ మాస్టర్ ఫీల్డ్ ఫెసిలిటేటర్ వంగ రఘు మాట్లాడుతూ డబ్ల్యూహెచ్ఓ జిహెచ్ఎస్ లో నిషేధిత అత్యంత విషపూరితమైన, పురుగుమందులు మనుషుల ఆరోగ్యానికి పర్యావరణానికి అత్యధిక హాని కలిగిస్తాయని, మనుషుల ఆరోగ్యానికి దీర్ఘకాలంలో క్యాన్సర్ కారక జన్యుపరమైన హార్మోనుల్ల పైన ప్రభావం కలిగిస్తాయని భావితరాల పిల్లలలో కూడా శారీరక మానసిక వైకల్యాన్ని కలిగిస్తాయని రైతులు అర్థం చేసుకొని వాటిని పూర్తిగా మానివేయాలని చెప్పడం జరిగింది. పర్యావరణంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపి పక్షులు జలచరాలు మరియు జంతువులకు ముప్పు వాటిల్లుతుందని రైతులకు తెలిపారు.అదేవిదంగా పంట అవశేషాలను కాల్చడం వలన గ్రీన్ హౌస్ గ్యాస్ లు (కార్బన్ డై ఆక్సైడ్,కార్బన్ మోనాక్సైడ్ ) గాలిలో కలిసిపోయి వాతావరణ మార్పులు ఏర్పడతాయని ఫలితంగా అధిక వర్షాలు లేదా వర్షాభావ పరిస్థితులు ఏర్పడతాయని. ఆ ప్రదేశంలోని మేలుచేసే సూక్ష్మ జీవులకి ప్రమాదం ఏర్పడుతుందని కావున పంట అవశేషాలు నేలలో కలియ దున్నడం వలన భూమిలో సేంద్రియ కర్బనం పెరుగుతుంది,నేలలో పోషకాలు స్థాయి పెరగడం వల్ల కొంత వరకు భూమిలో రసాయన ఎరువులను తగ్గించుకోవచ్చు రైతులు పెట్టుబడి తగ్గించుకొని దిగుబడి పెంచుకోవడంతో పాటు వాతావరణ మార్పులును అరికట్టవచ్చని తెలుపారు.అనంతరం గ్రామ రైతులతో కలిసి ర్యాలీ చేస్తూ రైతన్న మేలుకోఆరోగ్యాన్ని కాపాడుకొ రసాయనాలు వద్దు సేంద్రియలు ముద్దు అంటూ నినాదాలు పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసిఐ సిబ్బంది, మోహన్, రాజేందర్, మౌనిక,లత మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# తదుపరి సీజేఐగా జస్టిస్ గవాయ్

తరువాయి భాగం


పదోన్నతిపై వచ్చిన జస్టిస్ గవాయ్ సీజేఐగా ఆరు నెలలకుపైగా కొనసాగుతారు. 2025 నవంబర్ 23న ఆయన పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ కేజీ బాలకృష్ణన్ తర్వాత సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్న రెండో దళిత న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ కావడం విశేషం.

**పలు కీలక తీర్పులు..**

1960 నవంబర్ 24న మహారాష్ట్రలోని అమ్రావతిలో జన్మించిన జస్టిస్ గవాయ్ 2003 నవంబర్ 14న బాంబే హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2005 నవంబర్ 12న అదే హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అనేక చరిత్రాత్మక తీర్పులను వెలువరించిన సుప్రీంకోర్టుకు చెందిన పలు రాజ్యాంగ ధర్మాసనాలలో జస్టిస్ గవాయ్ కూడా ఉన్నారు. పూర్వ జమ్మూ కశ్మీరు రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే రాజ్యాంగంలోని 370 అధికరణను రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ఏకగ్రీవంగా సమర్థించిన ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ గవాయ్ కూడా ఉన్నారు. రాజకీయ పార్టీలకు నిధులను సమకూర్చే ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దు చేసిన మరో ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ సభ్యుడిగా ఉన్నారు. రూ. 1000, రూ. 500 నోట్లను రద్దు చేస్తూ కేంద్రం 2016లో తీసుకున్న నిర్ణయాన్ని 4:1 మెజారిటీతో ఆమోదించిన మరో ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ పాత్ర ఉంది. ఎస్సీల వర్గీకరణ చేపట్టేందుకు రాష్ట్రాలకు అధికారాలను అందచేస్తూ 6:1 మెజారిటీతో తీర్పును వెలువరించిన ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ ఉన్నారు. జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఓ ముఖ్యమైన తీర్పును వెలువరిస్తూ 15 రోజుల ముందస్తు నోటీసు ఇవ్వకుండా ఏ ఆస్తినీ కూల్చరాదని ఆదేశిస్తూ దేశవ్యాప్తంగా మార్గదర్శకాలు జారీచేసింది. అడవులు, వన్యప్రాణులు, చెట్ల పరిరక్షణకు సంబంధించిన అంశాలను విచారించే ధర్మాసనాలకు ఆయన సారథ్యం వహిస్తున్నారు.

# రాజస్థాన్‌కు పీడకల మిగిల్చిన స్టార్క్..

- **సూపర్ ఓవర్ థ్రిల్లర్‌లో నెగ్గిన ఢిల్లీ**
- **రెండు జట్లు ఒకే స్కోరు చేయడంతో సూపర్ ఓవర్**
- **రెండు బంతులు మిగిలుండగానే ఢిల్లీ గెలుపు**



విశాలభారతి, స్పోర్ట్స్ బ్యూరో:

ఐపీఎల్ 2025లో అసలు సిసలు మజాను అభిమానులు చూశారు. బుధవారం (ఏప్రిల్ 16) జరిగిన సూపర్ ఓవర్ థ్రిల్లర్ లో రాజస్థాన్ రాయల్స్ పై ఢిల్లీ క్యాపిటల్స్ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ముగిసిన మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ తో ఓడిపోయే మ్యాచ్ ను మొదట సూపర్ వరకు తీసుకెళ్లిన ఢిల్లీ.. ఆ తర్వాత సూపర్ ఓవర్ లో ఉత్కంఠ విజయాన్ని అందుకుంది. రెండు జట్లు 188 పరుగులు చేయడంతో మ్యాచ్ సూపర్ ఓవర్ కు దారి తీసింది. సూపర్ ఓవర్ లో మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ 11 పరుగులు మాత్రమే చేయగలిగింది. 12 పరుగుల లక్ష్య ఛేదనలో ఢిల్లీ ఒక రెండు బంతులు మిగిలి ఉండగానే థ్రిల్లింగ్ విక్టరీ కొట్టింది.

సూపర్ ఓవర్ లో రాహుల్ ఫోర్ కొట్టగా.. స్టబ్స్ సిక్సర్ కొట్టి మ్యాచ్ ను ఫినిష్ చేశాడు. ఈ మ్యాచ్ లో మొదట ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ 188 పరుగులు చేయడంతో మ్యాచ్ టై గా ముగిసింది. అత్యంత ఉత్కంఠ భరితంగా జరిగిన హై స్కోరింగ్ థ్రిల్లర్ లో మొదట బౌలింగ్ లో విఫలమైనా రాజస్థాన్.. ఛేజింగ్ లో ఓపెనర్ యశస్వి జైస్వాల్ (37 బంతుల్లో 51:3 ఫోర్లు, 4 సిక్సర్లు), నితీష్ రానా (28 బంతుల్లో 51:6 ఫోర్లు, 2 సిక్సర్లు) హాఫ్ సెంచరీలు చేసి రాజస్థాన్ జట్టును విజయం అంచుల వరకు తీసుకెళ్లారు.



## ఈడీ, సీబీఐని స్వార్థం కోసం వాడుకుంటున్నారు

విశాలభారతి, స్టేట్ బ్యూరో: ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను ప్రధాని మోడీ తన రాజకీయ స్వార్థం కోసం వాడుకుంటున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ ఛార్జ్ షీట్‌లో రాహుల్ గాంధీ, సోనియాగాంధీ పేర్లు చేర్చడంపై కాంగ్రెస్ దేశ వ్యాప్త నిరసనలు చేపట్టింది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్‌లో డీసీసీ అధ్యక్షులు ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి బీఎస్ఎన్ఎల్ భవన్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ చీఫ్ పాల్గొని మాట్లాడుతూ.. గాంధీ కుటుంబాన్ని అక్రమ కేసులతో లొంగదీసుకోవాలని ప్రధాని మోడీ ప్రయత్నిస్తున్నారు. మా పేపర్‌కు మా పార్టీ డబ్బులు ఇస్తే మనీలాండరింగ్ కేసుకు కిందకి ఎలా వస్తుంది? కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే నేషనల్ హెరాల్డ్ కేసులో అక్రమ కేసులు నమోదు చేస్తున్నారు. దేశం కోసం సర్వం త్యాగం చేసిన సోనియాగాంధీ కుటుంబంపై అక్రమ కేసులను దేశ ప్రజలు క్షమించరు. అక్రమ కేసులతో దేశ ప్రజల గొంతుకను నొక్కేసే ప్రయత్నం చేస్తున్నారు. దేశంలో ప్రతిపక్షాల మీద 95 అక్రమ కేసులను కేంద్రంలోని బీజేపీ సర్కార్ బనాయించింది. రాహుల్ గాంధీ కుల సర్వేకు పూనుకుంటే మోడీకి భయమెందుకు?..అని మహేష్ కుమార్ ప్రశ్నించారు.







# రసబసగా భీమ్‌గల్ లో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

- **హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎమ్మెల్యే వేముల**

బాల్కొండ,విశాలభారతి:

గత ప్రభుత్వ అసంబద్ధ పాలన వల్ల తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని జిల్లా ఇంచార్జ్ మంత్రి,పర్యాటక, సాంస్కృతిక,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అయినప్పటికీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేస్తోందని తెలిపారు. బాల్కొండనియోజకవర్గంలోని లబ్ధిదారులకు బుధవారం భీమ్‌గల్ పట్టణంలోని సహస్ర ఫంక్షన్ హాల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి,కలెక్టర్ రాజీవ్ గాంధీ చేతుల మీదుగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. భీమ్‌గల్ కి విచ్చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమస్యలపై ఆయన వినతి పత్రం అందజేశారు. త్వరితగతిన వాటిపై చర్యలు తీసుకొని పనులన్నీ పూర్తి అయ్యేలా చూడాలని మంత్రి జూపల్లిని ఎమ్మెల్యే వేముల కోరారు.అనంతరం మంత్రి జూపల్లి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి రాష్ట్రాన్ని 64 సంవత్సరాల పాటు పాలించిన 21 మంది ముఖ్యమంత్రులు 64 వేల కోట్ల రూపాయల అప్పులు చేస్తే,గత ప్రభుత్వం కేవలం పది సంవత్సరాల వ్యవధిలోనే 8 లక్షల కోట్ల అప్పులు చేసిందని దుయ్యబట్టారు.గత ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్, దళితులకు మూడెకరాల సాగు భూమి,నిరు ద్యోగులకు నెలకు మూడు వేల రూపాయల పెన్షన్ వంటి హామీలను గత ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు.గత ప్రభుత్వ హయాంలో చేసిన రూ.8 లక్షల అప్పులపై ప్రస్తుతం తమ ప్రభుత్వం ప్రతీ నెల వడ్డీ రూపంలోనే 6 వేల కోట్లు, సంవత్సరానికి 70 వేల కోట్ల రూపాయలు కట్టాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. అప్పుల భారం వల్లనే షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఇప్పటికిప్పుడు తులం బంగారం అందించలేని పరిస్థితి ఉందని స్పష్టం చేశారు.అయిన ప్పటికీ ప్రజలకు ఇచ్చిన మిగితా అన్ని హామీలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు.మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం,గ్యాస్ సిలిండర్ పై రూ.500 సబ్సిడీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి ఐదు లక్షల నుండి పది లక్షల రూపాయలకు పెంపు,సన్న ధాన్యానికి రూ.500 బోనస్, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ,పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం తమ ప్రభుత్వ నిబద్ధత, ప్రజాపాలనకు నిదర్శనమని గుర్తు చేశారు. ధరణి వల్ల ఇబ్బందులు పడ్డ రైతులకు భూభారతి చట్టాన్ని తెచ్చి సాంత్వన చేకూరుస్తున్నామని అన్నారు. 21వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తూ,రైతులకు రెండు లక్షల రూపాయల లోపు పంట రుణాలు మాఫీ చేశామని అన్నారు.ప్రజలు వాస్తవాలను గుర్తించాలని,తమ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రాజా గౌడ్,ఎమ్మార్వో షబ్బీర్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్,స్థానిక ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

**పోలీసులకు,బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య వాగ్వాదం...**

కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ముఖ్య మంత్రి డౌన్ డౌన్ అని, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటు నినాదాలు చేశారు.దాంతో అక్కడి పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు ఫంక్షన్ హాల్ నుండి వారిని భయటకి పంపే క్రమంలో పోలీసులకు బీఆర్ఎస్ నాయకుల మధ్య ఉద్రిక్త చోటు చేసుకోవడంతో చేసేది లేక లాఠీచార్జి చేశారు.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి వారితో రోడ్డుపై నిరసన ధర్నాకు దిగారు. పోలీసుల ఎంత చెప్పిన ధర్నను విరమించలేదు.ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర రెడ్డి అక్కడి చేరుకొని పరిస్థితులను శాంతిపజేయడంతో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ధర్నాను విరమించుకున్నారు

# చెట్ల నరికివేతకు అనుమతులున్నాయా?



తరువాయి భాగం

బీ ద చేంజ్ వెల్ఫేర్ సొసైటీ తరఫున సీనియర్ న్యాయవాది దామా శేషాద్రి నాయుడు, పి. మోహిత్ రావు, భారత ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా తుషార్ మెహతా, ఇంప్లీడ్ పిటిషన్ ద్వారా సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి హాజరయ్యారు.

**అనుమతులతోనే చెట్లు కొట్టేశాం..**

కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వానికి చెందినవేనని, అక్కడ అటవీ భూమి లేదని తెలంగాణ ప్రభుత్వం తరఫున అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. అన్ని అనుమతులతోనే ఆ భూముల్లో జామాయిల్ తరహా చెట్లు, ఇతర పొదల్ని తొలగించామని తెలిపారు. దీనికి సంబంధించిన సమగ్ర నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించామని గుర్తుచేశారు. ఇంతలో అమికస్ క్యూరీ పరమేశ్వర్ జోక్యం చేసుకుని.. తెలంగాణలో వాల్టా చట్టం ఉందని, దాన్ని సైతం విస్మరించారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీనికి జస్టిస్ గవాయి.. అనుమతులు తీసుకోకపోతే సీఎస్ సహా సంబంధిత అధికారులు అందరినీ జైళ్లకు పంపించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అయితే, ఆ భూమి కోసం 2004 నుంచి ప్రభుత్వం న్యాయ పోరాటం చేస్తోందని అభిషేక్ మను సింఘ్వి తన వాదనలను కొనసాగించారు. 2024లో అది తెలంగాణ ప్రభుత్వానికే చెందుతుందని న్యాయస్థానం స్పష్టం చేసిందని గుర్తు చేశారు. ఇన్నేళ్లుగా ఆ భూమిపై ఎవరు మాట్లాడలేదని, కానీ తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ)కి భూమిని కేటాయించిన తర్వాతే ఆ భూమి అటవీ శాఖదనే వాదన పుట్టుకొచ్చిందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం ఎంతో సదుద్దేశంతో అక్కడ పనులు ప్రారంభించిందని, కానీ కొందరు కావాలనే అసత్య ప్రచారాలతో అందరినీ తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. దీనికి జస్టిస్ గవాయి.. చెట్ల నరికివేతకు అనుమతి తీసుకున్నారో లేదో చెప్పాలని, అంతే తప్ప వందెకరాల్లో చెట్లను తొలగించడాన్ని సమర్థించుకోవద్దని హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణలో రాజీ పడే ప్రసక్తే లేదని విచారణ సందర్భంగా ధర్మాసనం స్పష్టం చేసింది.

**సెలవుల్లో చెట్లు నరకాల్సిన పనేంటి..?**

''చెట్ల నరికివేత తీవ్రమైన అంశం. పర్యావరణ పరిరక్షణకు వ్యతిరేకంగా చెట్లను నరికివేశారు. 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అనుమతులు తీసుకున్నారో లేదో చెప్పండి. వారాంతపు సెలవుల్లో మూడు రోజుల్లో అంత హడావుడిగా చెట్లు కొట్టాల్సిన అవసరం ఏమొచ్చింది? డజన్ల కొద్దీ బుల్‌డోజర్లతో అడవిని వంద ఎకరాల్లో అత్యవసరంగా తొలగించాల్సిన అత్యవసరమేంటో చెప్పండి? సరిహద్దుకు సులభమైన అనుసంధానం కల్పించే, దళాల కదలికను తెలిపే చార్‌ధామ్ రోడ్ల వంటి ముఖ్యమైన ప్రాజెక్టుల కోసం కూడా కేంద్ర ప్రభుత్వం ఈ కోర్టులో సంవత్సరాల తరబడి పోరాడాల్సి వచ్చింది. మహారాష్ట్రలో సచివాలయ నిర్మాణం కేసు రెండు దశాబ్దాలుగా సుప్రీంకోర్టులో ఉంది'' అని పేర్కొంది. ముంబై, చెన్నై, హైదరాబాద్ వంటి మహా నగరాల్లోని అటవీ భూములను కాపాడుకోపోతే ఎలా? అని ధర్మాసనం ప్రశ్నించింది. తమకు ప్రభుత్వాల గురించి ఆందోళన లేదని.. కేవలం మూడు రోజుల్లో 100 ఎకరాలను నాశనం చేయడానికి డజన్ల కొద్దీ బుల్‌డోజర్లను మోహరించడం గురించి మాత్రమే తాము ఆందోళన వ్యక్తం చేస్తున్నామని పేర్కొంది. ''అవసరమనుకుంటే.. వందెకరాలే కాదు, అక్కడ 2,400 ఎకరాల్లో ఒక్క చెట్టు కూడా కొట్టొద్దని ఆదేశాలివ్వాల్సి వస్తుంది...'' అని ధర్మాసనం హెచ్చరించింది.

**భూమి హక్కుల గురించి మేం పట్టించుకోం...**

కంచ గచ్చిబౌలిలో చెట్ల నరికివేత గత సుప్రీం తీర్పునకు విరుద్ధమని.. కానీ, తెలంగాణ సర్కారు స్వీయ ధ్రువీకరణ చేసుకుని చెట్లను తొలగించినట్లు కనిపిస్తోందని అమికస్ క్యూరీ పరమేశ్వర్ అభిప్రాయపడ్డారు. ఆ భూములను తాకట్టు పెట్టి ప్రభుత్వం రూ.10 వేల కోట్లు అప్పుగా తీసుకున్నట్లు కేంద్ర సాధికార కమిటీ (సీఈసీ) నివేదిక చెబుతోందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.



ఆ అంశం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అఫిడవిట్‌లో ఎక్కడా కనిపించలేదన్నారు. మంత్రుల ఆదేశాల ప్రకారం సీఎస్ అనుమతితోనే అక్కడ చెట్ల నరికివేత జరిగిందని స్పష్టం చేశారు. అయితే.. అధికారులు, మంత్రుల వివరణలు, ఆదేశాలను తాము పరిగణనలోకి తీసుకోబోమని, అక్కడ 1996 సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం నడుకుచున్నారా? లేదా? అనేదే తమకు ముఖ్యమని ధర్మాసనం తెలిపింది. ఆ భూములను మార్టిగేజ్ చేశారా? అమ్ముకున్నారా? అనేది తమకు అనవసరమని స్పష్టం చేసింది. చెట్లు కొట్టివేసే ముందు అనుమతి తీసుకున్నారా? లేదా? అనేది మాత్రమే తమకు ముఖ్యమని స్పష్టం చేసింది. కాగా.. ఆ సమయంలో సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్ రెడ్డి ధర్మాసనం దృష్టిని కొన్ని ఫొటోలను తీసుకెళ్లారు. వందెకరాల్లో విధ్వంసం జరిగిందని, అక్కడ వన్యప్రాణులు, పక్షులు ఎలా ఇబ్బంది పడ్డాయనే వాటిని వివరించారు. జంతువులను సురక్షించడం, నీటి సరఫరాను పునరుద్ధరించడం వంటి వాటి గురించి ఆయన ప్రస్తావించారు. దీంతో వన్యప్రాణుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జస్టిస్ బీఆర్ గవాయి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు. దీనికి సంబంధించి ఏ చర్యలు తీసుకున్నారో తదుపరి విచారణ తేదీన తమకు వివరించాలని స్పష్టం చేశారు. విచారణను మే 15కు వాయిదా వేసింది. అప్పటి వరకూ కంచ గచ్చిబౌలి భూములపై యథాతథ స్థితి కొనసాగుతుందని తెలిపింది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం, 17.04.2025
హైదరాబాద్
epaper:vishalabharathi.com
www.vishalabharathi.com
vishalabharathi Telugu Daily



## వక్ఫ్ బోర్డులో ముస్లింలే ఉండాలి

విశాలభారతి, నేషనల్ బ్యూరో: హిందూ మతానికి సంబంధించిన ట్రస్టుల్లో ముస్లింలను భాగం చేస్తారా అని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, బోర్డుల్లో ముస్లిమేతరులను చేర్చడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇక నుంచి ముస్లింలను కూడా హిందూ ఎండోమెంట్ బోర్డుల్లో భాగం చేసుకోవడానికి అనుమతిస్తానని మీరు చెబుతున్నారా? అలా అయితే ఈ విషయాన్ని బహిరంగంగా చెప్పండి' అని ప్రశ్నించింది. వక్ఫ్ సవరణ చట్టం 2025 రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సీజేఐ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని జస్టిస్ సంజయ్‌కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. వక్ఫ్ చట్టానికి తీసుకువచ్చిన మార్పుల ద్వారా ప్రభుత్వం గత చరిత్రను రద్దు చేయలేదని తెలిపింది. చాలా కాలం క్రితం వక్ఫ్‌గా ప్రకటించిన ఆస్తులను డీ-నోటిఫై చేయడానికి కొత్త చట్టం కింద ఉన్న పరిధిని ధర్మాసనం ప్రస్తావిస్తూ.. 200 ఏళ్ల క్రితం ఒక పబ్లిక్ ట్రస్ట్‌ను వక్ఫ్‌గా ప్రకటించినప్పుడు.. అకస్మాత్తుగా దానిని వక్ఫ్ బోర్డు స్వాధీనం చేసుకుంటోందని ఎలా చెబుతారని నిలదీసింది.



## రోడ్డు ప్రమాదంలో చనిపోయిన యాదమ్మ కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

- గాయపడిన వారికి పది లక్షలు చెల్లించాలి.
- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి.

**సూర్యాపేట, విశాలభారతి:**
సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన 15 మంది వ్యవసాయ కార్మికులు ఆత్మకూర్ (ఎస్) మండలం బొప్పారం గ్రామానికి మిరపకాయలు ఏరటానికి వెళుతూ కోట పహాడ్ గ్రామంలో ప్రమాదవశాత్తు ఆటో బోల్తాబడ్డ ఘటనలో చనిపోయిన యాదమ్మ కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించి, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించి ఆదుకోవాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. బుధవారం ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో మరణించిన యాదమ్మ మృతదేహాన్ని, గాయాల పాలై చికిత్స పొందుతున్న వ్యవసాయ కూలీలను ఐద్వా, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లు లక్ష్మి మాట్లాడుతూ సొంత గ్రామంలో పనులు లేకపోవడంతో వ్యవసాయ కార్మికులు పొట్ట పోషించుకునేందుకు సుదూర ప్రాంతాలకు ప్రతిరోజు ఆటోలలో ప్రయాణించటం మూలంగా రోడ్డు ప్రమాదం జరిగి వ్యవసాయ కార్మిక మహిళలు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం నాలుగు గంటలకు నిద్రలేచి ఆరు గంటలకే రైతుల భూముల్లో కూలి పని చేసుకొని రాత్రి వచ్చే వరకు ఏడు అవుతుందన్నారు. రెక్కల కష్టం మీద ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కార్మికులు రోడ్డు ప్రమాదాల మూలంగా చనిపోతున్నారని ఈ మరణాలు ప్రభుత్వ హత్యలేనని అన్నారు. ప్రభుత్వం కూలీలకు సొంత గ్రామాలలో ఉపాధి కల్పిస్తే ఇలాంటి ప్రమాదాలు జరిగేవి కాదన్నారు . వలసల నివారణ కోసం వచ్చిన ఉపాధి హామీని సక్రమంగా అమలు చేయకపోవడం, పని అడిగిన వారికి పని ఇవ్వకపోవడం చేసిన పనికి కూలి గిట్టుబాటు కాకపోవటం మూలంగా కూలీల సుదూర ప్రాంతాలకు కూలి పనుల కోసం వెళ్లడం జరుగుతుందన్నారు. ప్రమాదం లో తీవ్రంగా గాయాలు తలిగిన మహిళలకు ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కూలీలందరికీ మెరుగైన వైద్యం అందించి ప్రమాదం నుండి వారిని రక్షించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆశలత, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జున రెడ్డి, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు మందుకి బానిస అవ్వొద్దు

- డ్రగ్స్ నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట, విశాలభారతి:**
యువత కి చాలా భవిష్యత్ ఉందని, మత్తు ముందుకు బానిస అవ్వొద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ నందు నార్కోటిక్ కో ఆర్డినేషన్ సెంటర్ (యన్ సి ఓ ఆర్ డి ఎన్ కార్డు )పై జిల్లా ఎస్పి నరసింహ తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను విద్యాసంస్థలు ఎక్కువ ఉన్న సూర్యాపేట,కోదాడ లో యువత కి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అనుమానం ఉన్న ప్రదేశాలలో సి సి కెమెరాలు, లైట్స్, పెట్రోలింగ్ జరపాలని తెలిపారు. డ్రగ్స్ నుండి బయటపడేందుకు డి. అడిక్షన్ సెంటర్ ఏర్పాటు కి ప్రతిపాదనలు పంపటం జరిగిందని తెలిపారు. ఇండస్ట్రీయల్ ఉన్న ప్రదేశాలలో వేరే రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికుల ఉన్న చోట కమ్యూనిటీ మీటింగ్ ల్ నిర్వహించాలని అధికారులకి సూచించారు. విద్యా శాఖ, పోలీస్ శాఖ వారు యువత డ్రగ్స్ నుండి దూరంగా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలు అమలు చేయాలని అలాగే జిల్లా యువత చేడు వ్యసనాలకి, డ్రగ్స్ కి బానిస అవ్వకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.జిల్లా ఎస్పి నరసింహ మాట్లాడుతూ 2024 లో 139 మందిని, 2025 లో 23 మందిని గంజాయి తరలిస్తుండగా అరెస్ట్ చేయటం జరిగిందని గంజాయి మహమ్మారీ నేడు గ్రామాలకి విస్తరించి యువత చేడుపోతున్నారని, చివరికి చిన్న పిల్లలకి చాక్లేట్ రూపంలో మత్తు పదార్థాలు అలవాటు చేస్తున్నారని అన్నారు. జిల్లాలో ప్రహరీ క్లబ్స్, ఆంటీ డ్రగ్స్ కమిటీ లు డ్రగ్స్ నుండి జిల్లాకి విముక్తి కల్పించేందుకు కృషి చేయాలని తెలిపారు. ప్రతి బుధవారం అధికారులు డ్రగ్ ని నిర్ములన కి సంబందించిన పోస్ట్ లను వాట్సాప్ స్టేటస్, డిపి లుగా పెట్టుకోవాలని తెలిపారు. తదుపరి తెలంగాణ ఆంటీ నార్కోటిక్ బ్యూరో వారిచే రూపొందిన పోస్టర్ ని కలెక్టర్ విడుదల చేశారు. ఈ సమావేశం లో యాంటీ నార్కోటిక్ డ్రగ్స్ డి ఎస్ పి బిక్షపతి రావు, డి టి ఓ సురేష్ కుమార్,డి ఈ ఓ అశోక్, డి ఐ ఈ ఓ భాను నాయక్,డ్రగ్స్ ఇన్స్ పెక్టర్ సురేందర్, సూపరిటీడెంట్ శ్రీనివాస రాజు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ పాఠశాల ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు బోధన

- ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య

**దేవరుప్పల, విశాలభారతి:**
మండలం సింగరాజు పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి అడ్మిషన్స్ ప్రారంభం అవుతున్నాయి. కాబట్టి మన పాఠశాలలో అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యా బోధన జరుగుతుంది. మంచి అనుభవం గల ఉపాధ్యాయులు ఉన్నారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, ఉచిత యూనిఫామ్, మధ్యాన్న భోజనం వారంలో 3 గుడ్లు, రాగి జావా, మినరల్ వాటర్, చక్కని లైబ్రరీ, గ్రీన్ బోర్డ్స్, ఇంగ్లిష్ మీడియంలో కృత్యధార బోధన జరుగుతుంది. కాబట్టి ప్రైవేట్ స్కూల్ కు పంపే పేరెంట్స్ మన పాఠశాలలో మీ పిల్లలను జాయిన్ చేసి అనవసరంగా డబ్బులు వృధా చేసుకోవద్దని, ఒక సారి పాఠశాలను సందర్శించి ఆలోచిస్తారనికోరుతున్నాము.చివరిగా ఒక మాట కార్పొరేట్ పాఠశాల విద్యాబోధనకు ధీటుగా మన పాఠశాల లో విధ్యానందిస్తామని మాటిస్తున్నాము అది గ్రామంలోని ఇంటింటికి వాగ్దానం ఇస్తున్న ప్రధాన ఉపాధ్యాయులు అంబటి అంజయ్య ప్రాథమిక పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.





## ఏఐటీయూసీ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

- బిసిసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం రవి నారాయణ రెడ్డి కాలనీ పేస్ 3 పోరాట కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వాల్ పోస్టర్ను సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి, ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 21 22 శంషాబాద్, రంగారెడ్డి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసి) బి ఓ సి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్ అధ్యక్షతన జరిగే నాలుగవ మహాసభలు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు, ఈ మహాసభ ప్రారంభానికి ముందు కార్మికులచే ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందని నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులను సంఘటితం చేస్తూ ఉద్యమాలు చేపట్టడం జరుగుతుంది, ప్రభుత్వాలు మారిన.. కార్మిక సమస్యలు అపరిశుకృతంగానే ఉన్నాయి సంఘటిత ఉద్యమాల ద్వారానే పరిష్కరించుకోవలసిన అవసరం ఉందని రాష్ట్ర మహాసభలో నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి వాటి పరిష్కారం కొరకు సంఘటిత ఉద్యమాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందని అన్నారు, భారతదేశంలో నిర్మాణరంగం చాలా కీలకమైనది ఈ రంగంలో దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా కార్మికులు పనిచేస్తున్నారని నిర్మాణ రంగంలో పనిచేయుచున్న కార్మికులకు సమగ్రమైన సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలని ఏఐటియుసి నాయకత్వాన నిర్వహించే పోరాటాల ఫలితంగా 1996లో ఆనాటి యు డి ఎఫ్ ప్రభుత్వం భవన నిర్మాణాల కార్మిక సంక్షేమ చట్టాన్ని తీసుకువచ్చింది ఈ చట్టానికి అనుకూలంగా నిర్మాణ కార్మికుల సంక్షేమం కొరకు రాష్ట్రాలు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయడం నిర్మాణ పనుల నుండి ఒక శాతం సెస్సు వసులు చేసి కార్మిక సంక్షేమానికి ఉపయోగించాల్సిన సెస్సు చట్టం నిర్దేశించబడినది కానీ తెలంగాణలో నిర్మాణ రంగంలో పనిచేయుచున్న లక్షలాది మంది నిర్మాణ కార్మికులైన తాపీ, ఇటుక, రాయి, కంకర, సెంట్రింగ్, రాడ్ బెండింగ్, ప్లంబర్,ఎలక్ట్రిషన్,వడ్రంగి, కాంక్రీట్ మిక్సింగ్,పెయింటింగ్,మార్బల్స్ తదితర పనులు చేసే లక్షలాదిమంది కార్మికులందరినీ సంక్షేమ బోర్డులో సభ్యులుగా నమోదు చేసి వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని 60 సంవత్సరాలు దాటిన కార్మికులకు పెన్షన్తో సహా అన్ని సదుపాయాలు కల్పించాలని కోరారు, 2025 ఏప్రిల్ 21న శంషాబాద్ లో జరిగే కార్మిక ప్రదర్శనలో జిల్లాల నుండి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర హరి సింగ్ నాయక్, జిల్లా కార్యదర్శి ఆమనగంటి వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు కేతరాజు నరసింహ, మంగళపల్లి రవి, డాగుల రాములు,ధూపం నిరంజన్, బుచ్చి నాయక్ పాల్గొన్నారు.

# పల్లెల్లో పోలీస్ ప్రజా భరోసా

- చిల్పకుంట్ల గ్రామంలో పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం.
- ముఖ్యఅతిథిగా హాజరైన సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ .
- చిల్పకుంట్లకు శాంతియుత గ్రామంగా పేరురావాలి,
- యువత భవిష్యత్తు ఉన్నత స్థాయికి ఎదగాలి.
- చదువు విలువను గుర్తించి మంచిగా చదువుకోవాలి.
- అభివృద్ధి లో ఆదర్శంగా ఉండాలి.
- అలవాటుగా నేరాలకు పలడితే కఠిన చర్యలు ఉంటాయి.

\- సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్







**నూతనకల్, విశాలభారతి:**
ప్రజలకు చట్టాల గురించి వివరించడం శాంతి యుత సమాజం కోసం గ్రామాలలో పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అందులో భాగంగా బుధవారం నాడు చిల్పకుంట్ల గ్రామంలో పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహించారు.
పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ నూతనకల్ మండలం చిల్పకుంట్ల గ్రామంలో నూతనకల్ పోలీసులు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రింది స్థాయి నుండి ఎదిగి ఉన్నత స్థాయికి చేరిన వారిని ఆదర్శంగా తీసుకోవాలి, జీవితంలో తప్పటడుగు వేస్తే మళ్ళీ సరిదిద్దుకోవటం చాలా కష్టం అవుతుంది, సమయం వృధా అవుతుంది అన్నారు. చదువు విలువను గుర్తించాలి, ప్రతి ఒక్కరూ లక్ష్యంతో పెట్టుకుని చదువుకోవాలి ఉన్నత స్థాయికి ఎదగాలి, గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి అన్నారు. తప్పులు, నేరాలకు పాల్పడితే చట్టంలో ఎలాంటి శిక్షలు ఉన్నాయి అనేది చట్టం రూపొందించారు, చట్టానికి లోబడి నడుచుకోకపోతే, క్షణికావేశంలో, క్షేణిక అందంకోసం తప్పులు, నేరాలు చేస్తే జీవిత కాలం జైలు శిక్షలు అనుభవించాలి అన్నారు. తగాదాల గొడవలు ఉంటే చట్టపరిధిలో పరిష్కరించుకోవాలి అన్నారు. హత్యలకు పాల్పడ్డ కేసులో నరసింహులగూడెం గ్రామంలో 6 గురికి జీవితకాలం జైలు శిక్ష పడింది, పిల్లపై లైంగిక దాడికి పాల్పడ్డ కేసులో ఆత్మకూరు మండలానికి చెందిన ఒక వ్యక్తికి జీవిత కాలం జైలు శిక్ష పడింది అన్నారు. సాంకేతిక పెరిగినది మూఢనమ్మకాలకు పోయి సొంత బిడ్డను బలి ఇచ్చిన విషయమై మోతే మండలానికి చెందిన మహిళకు ఉరిశిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది అన్నారు. అత్యాశకు పోయి సైబర్ మోసగాళ్ళకు చిక్కితే ఆర్థికంగా లూటీ చేస్తారు, తక్కువ వడ్డీకి లోన్ వచ్చినది ప్రాసేసింగ్ ఫీజు కట్టాలి అంటే నమ్మి డబ్బులు చెల్లించవద్దు, మీరు డ్రగ్స్ కేసులో, ఇతర డిజిటల్ కేసులో చిక్కుకున్నారు అని సిబిఐ, సిఐడి పోలీస్ అధికారులం మాట్లాడుతున్నాను మిమ్ములను అరెస్టు చేస్తాము అని బయపెడతారు, కేసు నుండి తప్పిస్తం డబ్బులు కట్టాలి అంటారు భయపడి డబ్బులు కట్టవద్దు డిజిటల్ అరెస్టు అనేది అబద్ధం అన్నారు. ఎన్నికల సమయంలో తారతమ్యాలను, గొడవలకు పోయి ఇబ్బందులు పాడతారు అన్నారు, అవగాహన లేకుండా చట్టాన్ని ఉల్లంఘించి ఇతరుల పై, ఇతరుల ఆస్తులపై దాడులు చేయవద్దు అని తెలిపినారు, సమాజంలో అవగాహన లోపం వల్ల నేరాలకు పాల్పడి జీవితాలను జైలుపాలు చేసుకోవద్దు అన్నారు. చిల్పకుంట్ల గ్రామం పోలీస్ రికార్డ్ సమస్యాత్మక గ్రామంగా పేరు గాంచినది ఈ పేరు మారాలి గ్రామంలో పరిస్థితులు మారాలి, యువత ఆదర్శంగా ఉంటూ భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవాలని ఎస్పి గారు అన్నారు. నేరాల్లో చిక్కుకోవడం వల్ల యువత భవిష్యత్తులో ఉద్యోగాలు పొందే విషయంలో విదేశాలకు వెళ్లే విషయంలో పై చదువుల విషయంలో సమస్యలు వస్తాయి. మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు రోడ్డు భద్రత చర్యలు తీసుకోవాలి, అజాగ్రత్తగా మద్యం మత్తులో, అధిక వేగం తో, నిర్లక్ష్యంగా వాహనాలు తొలడం వల్ల రోడ్డు ప్రమాదాల జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు. అత్యాశకు పోయి సైబర్ మోసాల బారిన పడి డబ్బు కోగొట్టుకుంటున్నారు. మత్తు పదార్థాలకు బానిసలై యువత మంచి భవిష్యత్తును కోల్పోతుంది అన్నారు. జాగ్రత్తగా ఉండాలి చట్టానికి లోబడి ఉండాలి, సమస్యలు వస్తె సామరస్యంగా పరిష్కరించుకోవాలి, పోలీసులను, అధికారులను ఆశ్రయించాలి, చట్టాన్ని ఉల్లంఘిస్తే జైలుకు వెళ్లాల్సి వస్తుంది అన్నారు. అలవాటుగా నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయి, బైండోవర్ చేస్తాము, షీట్ నమోదు చేస్తాము అన్నారు. సామాజిక అంశాలపై పోలీసు కళాబృందం వారు పాట్లతో అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సీఐ నరసింహా రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణ రావు, మద్ధిరాల ఎస్సైవీరన్న, పోలీస్ సిబ్బంది గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం,
17.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## భూభారతిపై నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణను భూ సమస్యలు లేని రాష్ట్రంగా మార్చాలన్న లక్ష్యంతోనే భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఈ చట్టాన్ని ప్రయోగాత్మకంగా నాలుగు మండలాల్లో అమలు చేస్తున్నామన్నారు. ఆ మండలాల్లో రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలను గుర్తించేందుకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం కాజీపూర్‌లో గురువారం రెవెన్యూ సదస్సులను ప్రారంభించనున్నామన్నారు. చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గురువారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ల నేతృత్వంలో అన్ని మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 4 మండలాల్లో మాత్రం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. 18న ములుగు జిల్లా వెంకటాపురంలో నిర్వహించే రెవెన్యూ సదస్సులో తాను పాల్గొననున్నట్లు చెప్పారు. నారాయణ పేట జిల్లా మద్దూరు, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, ములుగు జిల్లా వెంకటాపురం మండలాల్లో భూ సమస్యలను గుర్తించేందుకు ప్రత్యేక దరఖాస్తును రూపొందించినట్లు తెలిపారు. కోర్టు పరిధిలో ఉన్న భూ సమస్యలను మినహాయించి.. మిగిలిన అన్ని సమస్యలపై వచ్చిన దరఖాస్తులను మే 1 నుంచి పరిష్కరిస్తామన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చే దరఖాస్తులను ఏ రోజుకా రోజు ఆన్‌లైన్‌లో నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపుతామన్నారు. మండలానికి రెండు గ్రామాల్లో నిర్వహించే అవగాహనా సదస్సులకు కలెక్టర్లు రోజూ హాజరు కావాలని కోరారు.



## ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన గ్యార నరసింహ స్థానిక ప్రజలు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

అబ్దుల్లాపూర్మెట్ మండలం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ గౌరెల్లి గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గ్రామ ప్రజలు కోరారు. అబ్దుల్లాపూర్మెట్ డిప్యూటీ తాసిల్దార్ కు గ్యార నరసింహ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌరెల్లి గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 238 లో ప్రభుత్వ భూమిలో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి ఒక్కొక్కరికి 120 చదరపు గజాల స్థలాన్ని కేటాయించి పట్టాలు మంజూరు చేయాలని కోరారు.గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు 1500 ఇందిరమ్మ,ఇండ్లు పట్టా సర్టిఫికెట్లు నిరుపేదలకు ఇచ్చారని అందులో 91 మంది ఇంటి నిర్మాణం చేసుకున్నారని తెలిపారు, మిగతా 1909 మంది పేదల దగ్గర పట్టా సర్టిఫికెట్లు అలాగే ఉన్నాయని కానీ వారికి ఇప్పటికీ ఇంటి స్థలం చూపించలేదన్నారు, ఇప్పటికైనా ప్రతి ఇంటిలో ఐదుగురు నలుగురు ముగ్గురు అన్నదమ్ములు ఉండి ఇల్లు లేక చాలా కుటుంబాలు కిరాయి ఇండ్లలో జీవిస్తూ ఇండ్ల కిరాయిలు చెల్లించలేక పిల్లల స్కూలు,కాలేజీ ఫీజులు చెల్లించలేక చానా ఆర్థిక ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు, ఇప్పటికైనా స్థానిక పేద ప్రజల ఇబ్బందులను గుర్తించి వారికి ఇంటి స్థలాలు, పట్టాలు ఇవ్వాలని కోరారు.



## స్లాట్ బుకింగ్ వద్దు పాత పద్ధతే కావాలి

- కీసర సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు డాక్యుమెంట్ రైటర్లు నిరసన.

**కీసర,విశాలభారతి :**

కీసర సబ్ రిజిస్టర్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్లు బుధవారం నిరసన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఫ్లాట్స్ రిజిస్ట్రేషన్ పద్ధతిని మార్చి స్లాట్ బుకింగ్ సిస్టంని ప్రవేశపెడుతున్న నేపథ్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసర కార్యక్రమం చేపట్టారు.కీసర సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్లు ప్లకార్డ్ పట్టుకొని కార్యాలయం ముందు ధర్నా చేశారు.ఈ సందర్భంగా డాక్యుమెట్ రైటర్ శిరీష మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 144 సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న దాదాపు 30 వేల మంది డాక్యుమెంట్ రైటర్లు ఉన్నారు.ప్రభుత్వం స్లాట్ బుకింగ్ పద్ధతి తీసుకొస్తే రోడ్డున పడతామని ఈ స్లాట్ బుకింగ్ పద్ధతిని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. అనంతరం సబ్ రిజిస్టర్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్ మహమ్మద్ఆఫీస్, ప్రసాద్,నర్సింగ్, రాజు, చారి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌తోనే గిరిజన గ్రామాల అభివృద్ధి

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు,విశాలభారతి:**

గిరిజన గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. అమనగల్లు మండలం రాం నుంతల గ్రామపంచాయతిలలో జై బాపు, జైభీం, జై సంవిధాన్ కార్యక్రమం టిపిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్,అమనగల్లు మార్కెట్ చైర్మన్ యాట గీతా నర్సింహా, మండల అధ్యక్షులు జగన్ స్థానిక నేతలతో కలిసి ప్రారంభించారు.. అనంతరం తండాలలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల గురించి వివరించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల పక్షపాతి అని, ఆయన నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఇటీవల కాలంలో పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పథకాన్ని అందించడం జరిగిందన్నారు.మారుమూల గ్రామంలో రోడ్లు, విద్య, వైద్యం, తదితర మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులు, గిరిజనుల అభివృద్ధిని విస్మరించిందన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తామని కాషాయపార్టీ కుట్ర పన్నుతుందని ఆరోపించారు. రాహుల్‌గాంధీ ఆదేశాల మేరకు గ్రామాలు, తండాల్లో జై బాపు, జైభీం, జై సంవిధాన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో

**ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

కడ్తాల్ మండల కేంద్రంలో మండల పరిధి లోని వివిధ గ్రామాలకు చెందిన దాదాపు 33 మంది లబ్దిదారులకు దాదాపు 16 లక్షల రూపాయల పైగా సిఎంఆర్ఎఫ్ చెక్కులు మరియు ఎల్ఓసి లు మంజూరయ్యాయి. బుధవారం ప్రైవేట్ గార్డెన్ లో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతు ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

# ఉద్యోగ సృష్టికర్తలుగా ఉండండి

- కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు
- కేఎస్ పీపీ పట్టాల ప్రదానోత్సవం

**పటాన్ చెరు,విశాలభారతి**





పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీ చేసిన కౌటిల్యా విద్యార్థులంతా ఉద్యోగ సృష్టికర్తలుగా ఉండాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు అభిలషించారు. ప్రతిష్టాత్మక కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ) తృతీయ పట్టభద్రుల దినోత్సవాన్ని ఏప్రిల్ 16న (బుధవారం) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ప్రాంగణంలోని కిన్నెర్ సెమినార్ హాలులో ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ అకడమిక్ ప్రొసెషన్ తో ప్రారంభమైన ఈ వేడుక జాతీయ గీతాలాపన, జ్యోతి ప్రజ్వలనతో శ్రీకారం చుట్టుకుంది. పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీలను అందుకుంటున్న విద్యార్థులను ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అభినందించారు. జాతీయంగా, ప్రపంచ వ్యాప్తంగా ప్రజా విధాన రూపకల్పనలో వారు పోషించే కీలక పాత్రను తన స్ఫూర్తిదాయక ప్రసంగంలో ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. 'మీరు వాస్తవ ప్రపంచంలోకి అడుగుపెడుతున్నప్పుడు, సమాజంలో అర్థవంతమైన మార్పును సృష్టించే జ్ఞానం, విలువలు, ఉద్దేశ్యాన్ని మీతో తీసుకెళ్లండి' అని ఆయన ఉద్బోధించారు. సాంప్రదాయ మార్గాలను మించి ఆలోచించమని గ్రాడ్యుయేట్లను ప్రోత్సహిస్తూ, 'ఉద్యోగ సృష్టికర్తలుగా ఉండండి. విధాన వ్యవస్థాపకతను అన్వేషించండి. మిమ్మల్ని మీరు సవాలు చేసుకోండి. కొన్నిసార్లు మీరు ఉపరితలంపైకి ఏమి పెరుగుతుందో చూడటానికి నీటిని కదిలించాలి. త్వరగా నేర్చుకోండి, నడవండి, పరుగెత్తండి, ఎగరండి కానీ ఎల్లప్పుడూ మీ పాదాలను స్థిరంగా ఉంచండి' అని ఉద్బోధించారు. గీతం అధ్యక్షుడు, విశాఖపట్టణం పార్లమెంటు సభ్యుడు ఎం.శ్రీభరత్ తన అధ్యక్షోపన్యాసంలో పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీలు అందుకుంటున్న విద్యార్థులను అభినందించారు. ఈ ఏడాది 30 మంది విద్యార్థులకు పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీలను ప్రదానం చేశారు. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బంగారు పతకాలను ఇచ్చి సత్కరించారు. మాస్టర్స్ ప్రోగ్రామ్ లో అగ్రస్థానంలో నిలిచిన ఒయిషిక్ భట్టాచార్యను గీతం అధ్యక్షుడి పేరిట ఏర్పాటు చేసిన బంగారు పతకంతో సత్కరించారు. చెరుకూరి శ్రీహర్షకు యనమంద్ర మల్లికార్జునరావు బంగారు పతకాన్ని ప్రదానం చేశారు. రోహిత్ సింగ్ గౌతమ్ ఉత్తమ క్యాప్ స్టోన్ ప్రాజెక్టుకు గానుగౌరవనీయమైన డీన్ బంగారు పతకాన్ని అందుకున్నారు. డిగ్రీ ప్రదానోత్సవాన్ని కేఎస్ పీపీ డీన్, ఐక్యరాజ్య సమితిలో భారతదేశ పూర్వ శాశ్వత ప్రతినిధి ప్రొఫెసర్ సయ్యద్ అక్బరుద్దీన్ నిర్వహించగా, ముఖ్య అతిథి డిగ్రీలు, సర్టిఫికెట్లను విద్యార్థులకు ప్రదానం చేశారు. గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్, డిగ్రీ రికార్డులను అధికారికంగా గీతం ఉప కులపతి ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజాకు అందజేశారు. గీతం అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు కేఎస్ పీపీ విద్యార్థి వైభవి అవస్థికి ప్రతిజ్ఞ ప్రతిని అందజేయగా, ఆమె విద్యార్థులతో బిగ్గరగా ప్రతిజ్ఞ చేయించారు. మాస్టర్స్ పట్టాను అందుకున్న విద్యార్థి షితిజ్ ఝా, 2025 తరగతి సమిష్టి ప్రయాణం, వారి ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ గ్రాడ్యుయేషన్ ప్రసంగం చేశారు. చివరిగా, కేఎస్ పీపీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వసుధ కట్జు వందన సమర్పణ, ఆ తరువాత జాతీయ గీతాలాపనతో ఈ పట్టాల ప్రదానోత్సవ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



## కబ్జాలకు గురవుతున్న కమ్మరి వాగు

- సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్మెట్ తాసిల్దార్ సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం అనాజ్ పూర్ గ్రామం దగ్గరలో ఉన్న లస్కర్ గూడ రెవిన్యూ లోని సంగి పైనుండి వచ్చే కుమ్మరి వాగు కబ్జా అయిపోయిన ఎఫ్ టి ఎల్ బప్పర్ జోన్ ని రక్షించాలని అబ్దుల్లాపూర్ మెట్టు తాసిల్దార్ సుదర్శన్ రెడ్డికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏర్పుల నరసింహ మాట్లాడుతూ, లస్కర్ గూడ నుండి, అనాజ్ పూర్ నుండి పోయే కల్వర్టు దగ్గర కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు. కుమ్మరి వాగుకు రాకుండా కాంపౌండ్ వాల్ నిర్మించి రోడ్డు వేస్తున్నారాని, పూర్తిగా పైనుండి వచ్చే నీళ్లను రాకుండా గోడ కట్టి ఎఫ్ టి ఎల్ బప్పర్ జోన్లో అక్రమంగా ఆక్రమించుకున్నారు. కావున అధికారులు వెంటనే స్పందించి కుమ్మరి వాగుకు అడ్డంగా నిర్మించిన గోడలను తొలగించి వాగులు రక్షించగలరని లేనిచో ఆందోళన చేయాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు లింగస్వామి గుండె శివ, వెంకటేష్, మహేష్ రవి పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఎప్పుడు ఎన్నికలు పెట్టినా ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలి

- తల్లోజు ఆచారి

**ఆమనగల్లు,విశాలభారతి:**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపునకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని జాతీయ ఓబిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. బుధవారం అమనగల్లు పార్టీ కార్యాలయంలో క్రియాశీల సభ్యుల సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు ధైర్యంగా పని చేస్తే ఎల్లవేళలా పార్టీ తోడుగా ఉంటుదని అన్నారు. ప్రధాని మోదీ చేపడుతున్న సంక్షేమ కార్యక్ర మాలను ప్రజల్లో తీసుకెళ్లాలన్నారు.రాబోయే స్థానిక సంస్థల్లో బీజేపీ సత్తా చాటాలని, వార్డు సభ్యులు మొదలుకొని సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, కౌన్సిలర్ అన్ని స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు గెలిచేల ఇప్పటి నుండే పని చేయాలని అన్నారు. ప్రభుత్వం ఎప్పుడు ఎన్నికలు పెట్టినా ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పార్టీలో పని చేసిన ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మాజీ జడ్పిటిసి కండె హరిప్రసాద్,మండలం బిజెపి పార్టీ అధ్యక్షులు కేకే ఎర్రవోలు శ్రీనివాస్, నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి పార్టీ కౌన్సిల్ నెంబర్ చెక్కల లక్ష్మణ్, సింగం సీనయ్య, కౌన్సిలర్స్ మాజీ విజయ్ కృష్ణ, కృష్ణ యాదవ్,కృష్ణ నాయక్, చెన్నకేశవులు,ఝాన్సీ శేఖర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం కోకన్వీనర్ రవి రాథోడ్, కల్వకుర్తి నియోజకవర్గం బిజెపి పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, ఎర్రోళ్ళ మహేష్, చెక్కల సాయి, కృష్ణ యాదవ్, మల్లేష్ యాదవ్,వెంకటయ్య,నరేందర్ రాథోడ్, నరేష్ నాయక్,శ్రీనివాస్, రాఘవేందర్, భగవాన్ రెడ్డిపాల్గొన్నారు.





## పేదోడి బియ్యంతో తవ్వన్న ఇంట్లో మంత్రి బువ్వ

**ఆర్మూర్,విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా పేదలకు పంపిణీ చేసిన సన్న బియ్యంతో భోజనం చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని బుధవారం మామిడిపల్లి లోని తవ్వన్న కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వమని ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ కార్యక్రమం పేదోడి వరకు చేరుతోందో లేదో స్వయంగా వెళ్లి చూడాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో పేదల ఇంట్లో భోంచేసే కార్యక్రమం చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే ప్రతి సంక్షేమ కార్యక్రమం, పథకాలు పేదలకు చేరేవరకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు పనిచేయాలని మంత్రి సూచించారు. ఉమ్మడి కుటుంబంలో భోజనం చేయడం చాలా సంతోషం కలిగించిందని సుమారు ఈ ఉమ్మడి కుటుంబంలో 70 మంది నివసిస్తున్నారని ఆయన చెప్పడం జరిగింది. ఉమ్మడి కుటుంబాలు ఉండడం వలన అందరూ సంతోషంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్బిన్ హందన్,ఆర్డీఓ రాజ గౌడ్, ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, ముత్యాల సునిల్ కుమార్, మునిసిపల్ కమిషనర్ రాజు, ఆర్మూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సాయిబాబా గౌడ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖందేశ్ శ్రీను , వెంకట్రాం రెడ్డి పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం,
17.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com






## ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇసుక బజార్లు ఏర్పాటు

- ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాకు తావు లేకుండా చర్యలు
- 24 గంటలు అందుబాటులో సాండ్ బజార్
- ప్రభుత్వం టన్ను సన్న ఇసుకను రూ.1,800కు, టన్ను దొడ్డు ఇసుకను రూ.1,600 గా నిర్ణయం
- ఆదిభట్లలో ఇసుక బజారును ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం,విశాలభారతి: మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎండీసీ) ఆధ్వర్యంలో ఆదిభట్లలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్ ను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇల్లు కట్టుకునేవారు ఈ సాండ్ బజార్ ను వినయోగించుకోవాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం టన్ను సన్న ఇసుకను రూ.1,800కు, టన్ను దొడ్డు ఇసుకను రూ.1,600కు ఇస్తోందని, ఆన్లైన్ లో బుక్ చేసుకుంటే ఇంటికే పంపుతారని తెలిపారు. ట్రాన్స్ పోర్ట్ చార్జెస్ అదనంగా ఉంటాయన్నారు. 365 రోజులు ఇసుక బజార్అందుబాటులో ఉంటుందన్నారు. ఇప్పటివరకు నాలుగు ఇసుక బజారులో ప్రారంభమయ్యాయి అని అందులో ఇబ్రహీంపట్నంలో నియోజకవర్గంలో రెండు ప్రారంభించామని తెలిపారు. వ్యాపారం చేయడానికి ఇసుక బజార్లను ప్రారంభించలేదని ప్రజల సంక్షేమం కోసం ఇసుక బజార్లు ఏర్పాటు చేశామన్నారు. అక్రమ ఇసుక దందాను అరికట్టేందుకు ప్రభుత్వమే ధర నిర్ణయించి, సాంద్బజార్లను అందుబాటులోకి తెస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి , ఎండీసీ ఎండీ సుశీల్ కుమార్, ఇబ్రహీంపట్నం మాజీ జడ్పిటిసి భూపతిగల్ల మహిపాల్ , యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు , నాయకులు శేఖర్ గౌడ్ (మామ) , మూడేడ్ల వెంకట్ రెడ్డి , బిల్డర్లు, లారీల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న నీలం మధు



పటాన్ చెరు,విశాలభారతి: కలియుగ దైవం, తిరుమల వెంకటేశ్వర స్వామిని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ దర్శించుకున్నారు. బుధవారం సుప్రభాత సేవలో ఆయన స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు. వైకుంఠ వాసుడు, దేవదేవుడు శ్రీనివాసుడు ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని నీలం మధు ఆకాంక్షించారు.

## వడదెబ్బతో అంగన్వాడీ ఆయా మృతి



గరిడేపల్లి, విశాలభారతి: మండల పరిధిలోని పొనుగోడు గ్రామములో అంగన్వాడి ఆయా నందిపాటి అరుణ వయసు 48 సంవత్సరములు మొన్న వడదెబ్బతో హుజూర్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మెరుగైన వైద్యం కోసం ఖమ్మం హాస్పిటల్ కి వెళ్లి చనిపోయినట్లు సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కే యాకూబ్ తెలిపారు అరుణ ఉపాధ్యాయునికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ప్రభుత్వ జీవో ప్రకారంగా ఆయాలకు రెండు లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని యాకూబ్ కోరారు కుటుంబంలో ఒకరికి ఐసిడిసి డిపార్ట్మెంట్లో ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దోసపాటి భిక్షం, సిఐటియు నాయకులు నందిపాటి మల్లయ్య, అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు నందిపాటి నరేష్, చిటికెల కిరణ్ లంకపల్లి రమేష్, ఒగ్గు మహేష్, కదురు మహేష్ ప్రశాంత్ అంబేద్కర్ పిచ్చయ్య రాజయ్య ధనలక్ష్మి సైదమ్మ డింపుల్ లక్ష్మి నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నోముల ప్రకాష్ రావు పుట్టిన రోజు వేడుకలు

సికింద్రాబాద్,విశాలభారతి: బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ ఫౌండర్ చైర్మన్ నోముల ప్రకాష్ రావు పుట్టినరోజు వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నామల గుండు వీరాంజనేయ స్వామి ఆలయ సభ్యులు బేతాళ నరేష్ ఆధ్వర్యంలో నాయకులు నోములను కలిసి కేక్ కట్ చేపించారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కళ్యాణ్, బండి లక్ష్మణ్, నాగులూరి శ్రీనివాస్, గంగాళం రాము తదితరులు పాల్గొన్నారు.

## దాసోజు శ్రావణ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన జక్కా వెంకట్ రెడ్డి




మేడిపల్లి,విశాలభారతి: ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన బీఆర్ఎస్ నేత డా. దాసోజు శ్రవణ్ కుమార్ శాసన మండలిలో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నాంపల్లి లోని రెడ్ రోస్ గార్డెన్ నందు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి,నాయకులు కిరణ్ నాయక్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## ఇల్లీగల్ కన్స్ట్రక్షన్స్ ఎట్ కేరాఫ్
# కొండాపూర్ శ్రీరామ్ నగర్

- తీరుమార్చుకోని అధికారులు
- కొనసాగుతున్న ఇల్లీగల్ కన్స్ట్రక్షన్స్
- చోద్యం చూస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది
- ఉన్నతాధికారుల తీరుపై సర్వత్రా అనుమానాలు
- శేరిలింగంపల్లి సర్కిల్-20 లో సిబ్బంది ఇష్టారాజ్యం



శ్రీరామ్ నగర్ బి బ్లాక్ ప్లాట్ నెంబర్ 874,875 లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణం.



శ్రీరామ్ నగర్ కాలనీ సి బ్లాక్ ప్లాట్ నం 432 లో రాజేందర్ అనే వ్యక్తి నిర్మిస్తున్న భారీ అక్రమ నిర్మాణం.

శేరిలింగంపల్లి,విశాలభారతి: అక్రమ నిర్మాణలకు కేరాఫ్ గా శేరిలింగంపల్లి సర్కిల్ 20 మారింది.ఇక్కడ వెలిసే బహుళ అంతస్తులతో పాటు అక్రమ నిర్మాణలు సైతం అదే స్థాయిలో కొనసాగుతున్నాయి. స్టిల్ట్ ప్లస్ 2 లేదా 3కు పర్మిషన్ తీసుకుంటారు,నిర్మాణం మాత్రం 56 అంతస్తులు దాటుతుంది. జీహెచ్ఎంసీ ఇచ్చే పర్మిషన్ కు,కట్టే కట్టడానికి ఎక్కడా సంబంధం ఉండదు. అయినా ఇబ్బడి ముబ్బడిగా బహుళ అంతస్థుల భవనాలు వెలుస్తూనే ఉంటాయి. తక్కువ స్థలంలో ఎక్కువ అంతస్థులు ఎలా నిర్మించాలన్నది శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో జరుగుతున్న నిర్మాణాలను చూస్తే ఇట్టే అర్ధమవుతుంది.ఇంత జరుగుతున్నా అధికారులు చోద్యం చూస్తారే తప్పా అక్రమార్కులపై సంబంధిత సిబ్బంది చర్యలు తీసుకోరు. ఇదిగో అదిగో అంటూ కాలం వెళ్ళదిస్తున్న, వాస్తవంలో మాత్రం ఎక్కడా చిత్తశుద్ధితో పనిచేస్తున్న దాఖలాలు మచ్చుకైనా కనిపించవు.ఆధారాలు చూపినా అవేమీ పట్టించుకోరు.తమ సర్కిల్ పరిధిలో ఏం జరిగినా ఉలుకూపలుకు ఉండదు. కిందిస్థాయి అధికారుల నుండి మొదలు ఉన్నతస్థాయి ఆఫీసర్ వరకు ఇదేతంతు. జీహెచ్ఎంసీ సిబ్బంది పనితీరుపై రోజుకో ఆరోపణ వస్తున్నా.. పూటకో పత్రికలో వార్తలు వెలువడుతున్నా.. సోవాట్ అంటారే తప్ప ఎక్కడా ఎలాంటి చర్యలకు ఉపక్రమించరు.

### గల్లీకో అక్రమ కట్టడం...

శేరిలింగంపల్లి సర్కిల్ 20 లో ప్రతీ కాలనీలో పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అందులో చాలావాటికి జీహెచ్ఎంసీ నుండి అనుమతులు లేవనే చెప్పాలి.నిర్మాణానికి అప్లై చేసినప్పుడు పేర్కొన్నదానికి, కొనసాగుతున్న కట్టడానికి ఎక్కడా పొంతన ఉండదు. స్టిల్ట్ ప్లస్ 2 లేదా 3 అంతస్థుల నిర్మాణానికి అనుమతి ఉంటే కట్టడం మాత్రం ఐదారు అంతస్థులు దాటుతుంది. అయినా ఇదేమని ప్రశ్నించరు.ఎవరైనా సదరు నిర్మాణంపై ఫిర్యాదు చేస్తే నోటీసులు ఇచ్చి కూల్చాల్సిన అధికారులు, కంప్లెయింట్ కాపీని బూచిగా చూపించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.ఇందులో సర్కిల్ కిందిస్థాయి సిబ్బంది, ఉన్నతాధికారులు ఒకరికి ఒకరు పోటీపడుతున్నారన్నా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అక్రమ నిర్మాణాలపై తరచూ ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈమధ్య కాలంలో కొందరు బిల్డర్లకు,ఇంటి యజమానులకు నోటీసులు జారీ చేసింది జీహెచ్ఎంసీ సర్కిల్ 20. కానీ నేటికి ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేని పరిస్థితి. కొండాపూర్ లోని శ్రీరామ్ నగర్ బి బ్లాక్ లో భాస్కర్ రెడ్డి అనే బిల్డర్ కు చెందిన ప్లాట్ నెంబర్లు 874875 కు మూడుసార్లు నోటీసులు జారీ చేశారు.అక్కడి నుండి ఎలాంటి రిప్లై రాకున్నా.. మిన్నకుండి పోయారంటే ఏ స్థాయిలో అధికారుల మేనేజ్ కొనసాగుతుందన్నది అర్ధం అవుతోంది.

### అది తన పని కాదు..?

శేరిలింగంపల్లి సర్కిల్ 20 పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ ఏ,బి,సి బ్లాకులలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై అసిస్టెంట్ సిటీ ప్లానర్ వెంకటరమణను వివరణ కోరగా.. కనీసం ఆ ప్రాంతాలను గుర్తించలేని పరిస్థితిలో ఉన్నారు.శ్రీరామ్ నగర్ కాలనీ అది ఎక్కడ ఉందో అని తెలియదని,అవి క్రింది స్థాయి సిబ్బందికి మాత్రమే తెలుస్తాయని తనకు తెలియదని సమాధానం ఇచ్చారు.అది తన పని కాదంటూ చెప్పుకోవడం విశేషం. కొసమెరుపు ఏమిటంటే ఆ నిర్మాణాల వెనకాల కొందరు మీడియా ప్రతినిధులు ఉన్నట్లు తెలుస్తోందని త్వరలోనే వాటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటానని చెప్పడం ఆయనకే చెల్లుతుంది.శేరిలింగంపల్లి సర్కిల్ 20 పట్టణ ప్రణాళిక విభాగానికి అసిస్టెంట్ సిటీ ప్లానర్ గా విధులు నిర్వహిస్తున్న వెంకటరమణకు కనీసం సర్కిల్ పరిధిలోని ప్రాంతంపై అవగాహన లేకపోవడం శోచనీయం.దీన్ని బట్టి ఏసిపి అధికారికి విధుల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చు.


**అసిస్టెంట్ సిటీ ప్లానర్ వెంకటరమణ**

### ఫిర్యాదులు అందినా పట్టించుకోరు..

శేరిలింగంపల్లి సర్కిల్ 20 పరిధిలో కొనసాగుతున్న ఇల్లీగల్ నిర్మాణాలపై తరచూ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు అందుతూనే ఉన్నాయి. అవి అక్రమ కట్టడాలని తెలిసినా అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదు.అదేంటి అంటే మాపై రాజకీయ నాయకులు,స్థానిక ప్రజా ప్రతినిధుల ఒత్తిడి ఏ స్థాయిలో ఉందో మీకు తెలుసా..? మా పని మమల్ని చేసుకోనివ్వడం లేదు.ఏం చేయమంటారు...? అంటూ ఇటీవల జిహెచ్ఎంసి సిబ్బంది తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.ఇందుకు ఉదాహరణగా సర్కిల్ 20 పరిధిలో శ్రీరామ్ నగర్ కాలనీ సి బ్లాక్ లో ప్లాట్ నెంబర్ 432 లో రాజేందర్ అనే వ్యక్తి నిర్మిస్తున ఆరంతస్తుల భారీ అక్రమ నిర్మాణం వెనకాల ప్రభుత్వ పెద్దల అండ దండలు ఉన్నాయని దానిపై అనేక ఫిర్యాదులు వచ్చిన అటు వైపు కనీసం వెళ్ళలేని పరిస్థితి నెలకొందని ఆవేదన చెందాడు. ఇలాంటి నిర్మాణాల పట్ల అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఈ వ్యవహారంలో ఏసిపి, టిపిఎస్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది.అదే అదునుగా టీపీఎస్ సిబ్బంది ఇష్టా రాజ్యంగా వసూళ్లకు పాల్పడుతున్నారని,బిల్డింగ్ కు ఇంతా అని రేట్ ఫిక్స్ చేసి వాటాలు వేసుకుంటున్నరని బహిరంగంగా చర్చించుకుంటున్నారు ఫిర్యాదుదారులు. అక్రమ నిర్మాణంపై ఎవరైనా మున్సిపల్ సిబ్బందిని ప్రశ్నిస్తే చాలు ఒంటికాలిపై అంతెత్తున లేస్తున్నారు. మీకేందుకంత అత్యుత్సాహం,మీదేం పోతుంది,మీకేమన్నా కావాలా చెప్పండి సెటిల్ చేపిస్తాం. అంటూ జీహెచ్ఎంసీ సిబ్బందే బేరాలు పెట్టిన సందర్భాలు ఉన్నాయంటున్నారు ఫిర్యాదుదారులు. కానీ చర్యలు మాత్రం తీసుకోరు.

### నాది కొండారెడ్డి పల్లి.. సీఎం రేవంత్ రెడ్డి నా కన్నా బచ్చ..!

శ్రీరామ్ నగర్ కాలనీ బి బ్లాక్ లో భాస్కర్ రెడ్డి అనే బిల్డర్ నిర్మిస్తున్న రెండు ప్లాట్లకు మూడు నోటీసులు జారీచేశారు.దాదాపు నెలరోజులు గడుస్తున్నా నేటికి చర్యలు తీసుకోలేదు. కారణం తనది సీఎం రేవంత్ రెడ్డి ది ఒకటే ప్రాంతం అంటూ..సీఎం రేవంత్ రెడ్డి తన ముందు బచ్చ అని తనకే నోటీసులు జారీ చేస్తారా.. మీ సంగతి చూస్తానంటూ సిబ్బందిపై తీవ్ర పరుష పదజాలంతో దూషించి టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై చిందులు తొక్కినట్లు తెలిపారు.అలాగే శ్రీరామ్ నాగర్ కాలనీ 'సి' బ్లాక్ లో రాజేందర్ అనే వ్యక్తి నిర్మిస్తున్న ప్లాట్ నెంబర్ 432 లో భారీ అక్రమ నిర్మాణం వెనుక ప్రభుత్వ పెద్దల నుంచి ఆదేశాలున్నాయని అటువైపు వెళ్ళకూడదు అంటూ సర్కిల్ 20 అసిస్టెంట్ సిటీ ప్లానర్ వెంకట రమణ తనకు ఆదేశాలు ఇచ్చారని టౌన్ ప్లానింగ్ సిబ్బంది తెలపడం విశేషం.ఇలాగే పలు నిర్మాణాలకు నోటీసులు జారీ చేసినా నిర్మాణాలు మాత్రం ఆగడం అటుంచితే ఇంకస్తా వేగంగా అక్రమ నిర్మాణాలు పెరిగాయి. త్వరగా పూర్తిచేసి కలర్స్ వేసేయండి అంటూ బిల్డర్లకు సిబ్బంది,చైన్ మెన్ ఉచిత సలహాలు ఇవ్వడం గమనార్హం.ఇలా ఈ సర్కిల్ లో పనిచేసే అధికారులు, కింది స్థాయి సిబ్బంది పని విషయంలో కాకుండా అక్రమార్కులతో అంటకాగుతూ వారికి సపోర్ట్ చేయడంలో పోటీపడుతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ జేబులు మాత్రం ఫుల్ గా నింపుకుంటున్నారన్న ఆరోపణలు బోలేడున్నాయి. సర్కిల్ లో సాగుతున్న ఇల్లీగల్ కట్టడాలపై జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఎందుకు చోద్యం చూస్తున్నారన్నది ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. రోజురోజుకు విమర్శలు వెల్లువెత్తుతున్నా ఉన్నతాస్థాయి అధికారులు పట్టనట్లు వ్యవహరించడం వెనక ఏదో మర్మం ఉందన్న అనుమానాలు సామాన్యుల మదిలో మెదులుతున్నాయి.మరి ఇకనైనా చర్యలు తీసుకుంటారా లేదా అనేది వేచి చూద్దాం.




శ్రీరామ్ నగర్ సి బ్లాక్ ప్లాట్ నం 387

vishalabharathi Telugu Daily
విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం,
17.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆర్ట్ కళాకారులకు సన్మానం

**నేరేడుచర్ల, విశాలభారతి:**

అర్ట్ కళకారుల దినోత్సవం సందర్భంగా బుధవారం వాసవి క్లబ్ జిల్లా చైర్మన్ కొత్త లక్ష్మణ్ అధ్వర్యంలో ఆర్ట్ కళాకారులైన నరసింహారావు,చందు,సురేశ్,భరత్ లను శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ జిల్లా చైర్మన్ కొత్త లక్ష్మణ్ మాట్లాడుతూ ఆర్ట్ కళాకారులలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. కనువిందు చేసే కళా నైపుణ్యం సామాజిక మార్పుకు అవసరమన్నారు. సన్మానం పొందిన ఆర్ట్ కళాకారులు మాట్లాడుతూ నేరేడుచర్ల అర్ట్ కళకారులను వాసవి క్లబ్ గుర్తించి సన్మానించటం గర్వంగా ఉందన్నారు. ఈ సన్మానంతో తమ బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మాజీ అధ్యక్షుడు వూటుకూరి నటరాజు, వుప్పల పుల్లయ్య, చెరకు రాము, లక్ష్మణ్, ప్రసాద్, వెంకటనర్సయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## వడ్లు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- వ్యవసాయ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

**చౌటుప్పల్, విశాలభారతి:**

మండలంలోని వివిధ గ్రామాలలోని ఎస్ లింగోటం, నేలపట్ల, మందోళ గూడెం, మల్కాపురం, అల్లాపురం, ఎనగంటి తండాలో ఐకేపీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను చౌటుప్పల్ వ్యవసాయ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ చింతల దామోదర్ రెడ్డి,ఎమ్మార్వో హరికృష్ణ,ఏఈఓ నాగరాజు, ఏసీ నాయక్, ఉప్పు భద్రయ్య చెన్నగోని అంజయ్య గౌడ్,వ్యవసాయ కమిటీ డైరెక్టర్లు, ఢిల్లీ చంద్రకళ, చప్పిడి సంజీవరెడ్డి, ఎండి గౌస్ ఖాన్, పబ్బు శ్రీకాంత్ గౌడ్, బోయ వెంకట్, నాయకులు, కాసర్ల, శ్రీనివాస్ రెడ్డి, పాశం సంజయ్ బాబు,అర్ధ వెంకట్ రెడ్డి, గోపబోయిన మహేష్ యాదవ్,తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**గరిడేపల్లి, విశాలభారతి:**



పొనుగోడు గ్రామానికి చెందిన గండెల శేషమ్మ అనే మిత్రురాలు కొంత కాలం క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో మృతి చెందడంతో తనకున్న ఇద్దరు ఆడపిల్లల కొరకు ఏదో ఒక రూపంలో ఆదుకోవాలని బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు చామకూరి అంజి గౌడ్ ఆధ్వర్యంలో 2006 2008 ఇంటర్ మిత్రులు వారి కుటుంబ సభ్యులకు 8000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అంజి గౌడ్ మాట్లాడుతూ స్నేహం అనేది చదువు వరకే ఆగిపోవద్దన్నారు. కష్ట నష్టాల్లో కూడా స్నేహబంధాన్ని విడోదన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని విజయ్, ఉపేందర్, సూబాద్రా,జనార్ధన్ ,నర్సింహ రావు,మంగ సైదులు,సునీల్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా వేసవి సెలవుల్లో ఎంసెట్ తరగతులు

- అలాంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి
- స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ దొంతగొనీ శివకృష్ణ డిమాండ్

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**



ఇంటర్మీడియట్ కార్పొరేట్ కళాశాలలో నిబంధనలకు విరుద్ధంగా వేసవి సెలవుల్లో ఎంసెట్ తరగతులు నిర్వహిస్తున్నారని అలాంటి కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ వీరపట్నం జిల్లా కన్వీనర్ , స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ దొంతగొనీ శివకృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ విద్యా వ్యాపారం చేస్తూ ర్యాంకుల కోసం శ్రీ చైతన్య , నారాయణ కార్పొరేట్ విద్యాసంస్థలు ఎంసెట్ క్లాసుల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా వేసవి సెలవుల్లో సెకండియర్ క్లాసులో నడుపుతూ అకాడమిక్ ఇయర్ ప్రారంభానికి ముందే సిలబస్ పూర్తి చేయాలని ఉద్దేశంతో సెలవుల్లో కూడా గంటల తరబడి క్లాసులు పేరిట మానసికంగా విద్యార్థులను హింసిస్తూ ఉన్నారని మండిపడ్డారు. విద్యార్థులకు సెలవులు ఇవ్వకుండా తరగతులు నిర్వహిస్తూ మానసిక వేధిస్తున్నటువంటి నారాయణ , శ్రీ చైతన్య కళాశాలల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారులు నిబంధనలు పాటించని విద్యాసంస్థల పైన చర్యలు తీసుకుంటామని పత్రికా ప్రకటనలు ఇస్తున్నారు తప్ప నిబంధనలు పాటించని విద్యాసంస్థల పైన స్పందించి చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా విద్యాశాఖ అధికారులు వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఎబివిపి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

## తహసీల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ప్రారంభం

**తిరుమలగిరి, విశాలభారతి:**

మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో చలివేంద్రాన్ని తాసిల్దార్ బి హరిప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ ఎస్ కే జాన్ మహమ్మద్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆటోపై మైక్ పెట్టి ప్రభుత్వ ఉపాధ్యాయులు వినూత్న ప్రచారం

**పినపాక, విశాలభారతి :**





ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు ఆటో పై మైక్‌తో ప్రచారం చేస్తున్నారు. పినపాక మండలంలోని ఏడూళ్ళ బయ్యారం గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల ప్రయోజనాల గురించి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఈ వినూత్న ప్రయత్నం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడానికి దోహదపడుతోంది. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ పథకాల గురించి ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గత, ప్రస్తుత ప్రభుత్వాలు అనేక సంస్కరణలు అమలు చేస్తున్నాయి. దీంతో గత కొంతకాలంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరే వాళ్ల సంఖ్య పెరుగుతోంది. అయితే ఇంకా కొన్ని చోట్లా ప్రైవేటు పాఠశాలల ధాటికి ప్రభుత్వ బడులు తట్టుకోలేకపోతున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులను ఆకర్షించేందుకు ఉపాధ్యాయులు వినూత్న ప్రచారం చేపట్టారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలన్న ప్రభుత్వ సంకల్పానికి తమ వంతు సాయం చేయాలనుకున్నారు. ఏడూళ్ళబయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గ్రామంలో గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న విద్యపై, మౌలిక సదుపాయాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ పాఠశాలలకు పంపాలని కోరుతున్నారు. ఎంఈఓ నాగయ్య, ఉపాధ్యాయ సిబ్బంది ఎండను సైతం లెక్కచేయకుండా పాఠశాలల్లో విద్యార్థులను హాజరుశాతం పెంచేందుకు తీవ్రమైన కృషి చేస్తున్నారు. ఏడూళ్ళబయ్యారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నామని, ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సమాజ సేవ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తల్లిదండ్రులకు తెలుపుతున్నారు. ఏడూళ్ళబయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు ప్రభుత్వ శాఖల్లో, విదేశాల్లో ఉన్నతమైన స్థానాల్లో ఉండడమే కాకుండా పాఠశాలకు సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. వీరిలో కొంతమంది ఇతర దేశాల్లో కూడా సెటిల్ అయ్యారని, వీరు కూడా తాము చదువుకున్న పాఠశాలకు అన్ని విధాలుగా విద్యార్థులకు సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. మీ పి ల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపండి.. మెరుగైన విద్యను అందించి వారిని ఉన్నత స్థానంలో ఉంచుతామంటూ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు తెలుపుతున్నారు. ప్ర భుత్వ పాఠశాలలు అంటే చక్కని విద్య. సామాజిక సేవలు, నైపుణ్యంతో కూడిన విలువలను కూడా నేర్పిస్తామని ఉపాధ్యా యులు బోధిస్తున్నారు. ఏడూళ్ళబయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఇలా ప్రచారం నిర్వహిస్తుండడంతో పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు తల్లిదండ్రులు మక్కువ చూపెడుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం పెద్దపీట వేస్తుండడంతో మరలా ప్ర భుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం వచ్చిందనడంలో సందేహం లేదు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన చింతల దామోదర్ రెడ్డి

**చౌటుప్పల్, విశాలభారతి:**

పిఏసిఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి యస్.లింగోటం, నేలపట్ల, మందోళ్ల గూడెం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి,చౌటుప్పల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య కలిసి ప్రారంభించారు. సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ రూ. 2320 బి గ్రేడ్ రూ. 2300 పొందాలని తెలియజేశారు. రైతులు తమ ధాన్యంలో తాలు, పెద్ద, రాళ్లు లేకుండా శుభ్రపరుచుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు చలువ పందిర్లు, మంచినీటి సౌకర్యం కల్పించామని తెలిపారు.నేడు పలు కేంద్రాలు మసీదు గూడెం, నక్కలగూడెం,పెద్ద కొండూరు,చౌటుప్పల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి తెలిపారు. ఆయా గ్రామాల రైతులు కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో పాల్గొనగలరని.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన వెంటనే కాంటాలు వేయించగలమని తెలిపారు. కాంటాలు వేసిన బస్తాలు కేటాయించిన రైస్ మిల్లుకు పంపనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మరియు డైరెక్టర్స్ గార్లను,పిఏసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి శాలువ కప్పి సన్మానించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఆ సంఘ వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్,ఏఎంసీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మండల వ్యవసాయ అధికారి ఎం. నాగరాజు, పిఏసీయస్ డైరెక్టర్స్ బోరెం నర్సిరెడ్డి, పబ్బతి వెంకటయ్య, శ్రీశైలం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కమిటి ఎన్నిక

- తిరుమలగిరి మండల కోఆర్డినేటర్ గా ఎర్ర యాదగిరి

**తిరుమలగిరి, విశాలభారతి:**



మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఈ రోజు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్, అభియాన్, మండల కోఆర్డినేటర్ గా తాటిపాముల గ్రామానికి చెందిన ఎర్ర యదగిరి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నికకు సహాకరించింన తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేల్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మండల అధ్యక్షులు ఎల్సోజ్ నరేష్‌కు నా ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ తిరుమలగిరి మండల కోఆర్డినేటర్ గా నాపైన పెట్టిన బాధ్యతను ప్రజలలోకి తీసుకెల్లి జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్, కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో నిర్వహించి ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, జిల్లా యువజన ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, తుంగతుర్తి నియోజక వర్గం యువజన సంఘం ఉపాధ్యక్షులు బాకీ సజ్జన్, మండల యువజన అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్, తుంగతుర్తి ప్రెస్ క్లబ్ ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య పాల్గొన్నారు.



## గర్భిణీలకు తల్లులకు పోషణ పక్షం అవగాహన

**దేవరుప్పల, విశాలభారతి:**

మండలం సింగరాజు పల్లి గ్రామం అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి గారి ఆధ్వర్యంలో పోషణ పక్షంలో సరైన పోషణ ఆరోగ్య అంశాలపై తెలంగాణలో పోషణ లోపం ఏ గ్రామంలో కనిపించకూడదు అనే, ధీమాతో మొదటి 1000 రోజుల గురించి అంటే తల్లి గర్భం దాల్చినప్పటి నుండి బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చే అంతవరకు మంచి పోషక ఆహారం తీసుకోవలసిన తెలియజేశారు. పల్లె దవాఖాన డాక్టర్ జెసిక పాల్గొని మాట్లాడుతూ అన్ని రకాల ఆహారాలు తీసుకోవాలని ఐరన్ క్యాల్షియం, ప్రోటీన్స్, విటమిన్స్ మనం తినే ఆహారంలో ఉండేలా చూసుకోవాలని అన్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రంలో లభించే ఆహారం పదార్థాలతో మరియు బాల అమృతంతో లడ్డు దోష, రాగిజావా, పల్లి, నువ్వులతో, తయారు చేసుకుని తినవలసిన పద్ధతుల గురించి తల్లులకు చేసి చూపించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఎన్ఎం సృజన, సెకండ్ ఏఎన్ఎం కవిత, ఆశాలు పద్మ, శారద, సిఏలు దాసగాని మహేశ్వరి, మేడ స్వామి, అంగన్వాడి ఉపాధ్యాయులు మేకపోతుల రేణుక, కొమ్ము మంగ, చింతల శ్రీలత, ఆయాలు లక్ష్మి, శంకరమ్మ, లక్ష్మి, మరియు తల్లులు గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, తదితరులు పాల్గొన్నారు.



## రైతు ఆర్థిక అభ్యున్నతే లక్ష్యం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**పటాన్ చెరు,విశాలభారతి**

రైతుల ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం లకడారం, తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి గ్రామం పిఎసిఎస్ ల పరిధిలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వడ్లకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గ పరిధిలోని కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో రుద్రారం పిఎసిఎస్ అధ్యక్షులు పాండు, ముత్తంగి పిఎసిఎస్ అధ్యక్షులు బిక్షపతి, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, మేరాజ్ ఖాన్, అశోక్, కిట్టు, రామకృష్ణ, డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

# ఓదెల 2.. బ్లాక్ బస్టర్ వైబ్స్!

తమన్నా భాటియా ప్రధాన పాత్రలో నటించిన ఓదెల 2 మరికొన్ని గంటల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. అశోక్ తేజ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాను సంపత్ నంది నిర్మించారు. నాలుగు సంవత్సరాల క్రితం వచ్చిన ఓదెల రైల్వే స్టేషన్ కు కొనసాగింపుగా రూపొందిన ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలున్నాయి. ఈ చిత్రంలో తమన్నా అఘోరా పాత్రలో ఓ గ్రామాన్ని హింసిస్తున్న దెయ్యానికి వ్యతిరేకంగా పోరాడే పాత్రలో కనిపించనున్నారు. ఆమె పాత్ర చాలా పవర్ఫుల్ అని ట్రైలర్ లోనే స్పష్టమైంది. భయాన్ని కలిగించే దృశ్యాలతో పాటు, భక్తి భావాన్ని కలిగించే సన్నివేశాలు కూడిన ఈ చిత్రం ఎంతో ఉత్కంఠ రేపుతోంది. తొలి భాగంలో నటించిన హెబ్బా పటేల్, వశిష్ట ఎన్. సింహ, మురళీ శర్మ తదితరులు ఈ సినిమాలో కూడా కనిపించనున్నారు. ఇక లేటెస్ట్ అందిన సమాచారం ప్రకారం ఈ సినిమా నిడివి 2 గంటల 29 నిమిషాలని తెలుస్తోంది. ఇలాంటి సినిమాలకు ఇది పర్ఫెక్ట్ రన్ టైమ్ అని చెప్పవచ్చు. భగవంతుడికి, దెయ్యానికి మధ్య జరిగే ధార్మిక సంగ్రామాన్ని ఈ కాలవ్యవధిలో పూర్తి స్థాయిలో చూపించబోతున్నారు. సాధారణంగా ఇలాంటి చిత్రాలు తక్కువ నిడివితో ఉండగా, ఈ చిత్రం మాత్రం విభిన్నంగా సాగనుంది. దర్శకుడు అశోక్ తేజ ఈ కథను చక్కగా మలిచారని సినీ వర్గాలు అంటున్నాయి. ఈ చిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందించారు. ట్రైలర్ లో వినిపించిన నేపథ్య సంగీతం ఇప్పటికే ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా శివతత్వంతో కూడిన గాఢ భావాలను కలిగించే డైలాగులకు తోడుగా వినిపించే సంగీతం, చిత్రానికి ఒక ప్రత్యేకతను కల్పించింది. కాస్ట్యూమ్స్, కళా నిర్మాణం, కేమేరా పనితనం అన్ని కూడా పాజిటివ్ వైబ్స్ క్రియేట్ చేస్తున్నాయి. ఇక సెన్సార్ నుంచి అప్పడే బ్లాక్ బస్టర్ అనేలా టాక్ వస్తోంది. ఈ సినిమాను చూసిన ప్రముఖులు సైతం పాజిటివ్ గా స్పందించారని తెలుస్తోంది. ముఖ్యంగా తమన్నా నటనకు విశేషమైన ప్రశంసలు లభిస్తున్నాయి. ఆమె పాత్రకు పూర్తి స్థయిలో న్యాయం చేశారు అని పలువురు అంటున్నారు. చిత్రంలో దృశ్యాలు, భావోద్వేగాలు ప్రేక్షకుల మనసును తాకేలా ఉన్నాయని ముందస్తు టాక్ స్పష్టం చేస్తోంది. మొత్తంగా చెప్పాలంటే, ఓదెల 2 ఒక హారర్ థ్రిల్లింగ్ ఫీల్ ను కలిగిస్తూనే, భక్తిని ఒకే చోట హైలెట్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఫైనల్ గా ఒక కొత్త అనుభూతిని ప్రేక్షకులకు అందించబోతోంది. తమన్నా కెరీర్ లో ఇది మరో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీగా నిలవొచ్చని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.






# శ్రీదేవి కూతుళ్లు ఊరుకుంటారా పూజా

ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఓ వెలుగు వెలిగిన అగ్ర కథానాయికల్లో శ్రీదేవి టాప్ ప్లేస్ లో ఉంటారని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ స్టార్ చేసిన ఆమె.. ఆ తర్వాత హీరోయిన్ గా ఎన్నో చిత్రాల్లో నటించి మెప్పించారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ భాషల్లో అనేక సినిమాల్లో యాక్ట్ చేసి మంచి హిట్స్ అందుకున్నారు. అయితే శ్రీదేవి మరణం ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీకి తీరని లోటు అని చెప్పాలి. అదే సమయంలో ఆమె బయోపిక్ వస్తున్నట్లు ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. ఇప్పుడు ఆ విషయంపై హీరోయిన్ పూజా హెగ్డేకు ప్రశ్న ఎదురైంది. శ్రీదేవి బయోపిక్ ఫిక్స్ అయితే.. అందులో యాక్ట్ చేస్తారా అని పూజను క్వశ్చన్ చేశారు. ఇప్పటికే ఎల్లువచ్చి గోదారమ్మ (గద్దలకొండ గణేష్ సినిమాలోని పాటను ఉద్దేశించి)లో యాక్ట్ చేశానని నవ్వుతూ అన్నారు. ఎందుకంటే ఆ సాంగ్ ఒరిజినల్ వెర్షన్.. దేవత మూవీలోనిదని తెలిసిందే. ఆ సినిమాలో హీరోయిన్ గా శ్రీదేవినే నటించారు. ఆ ఉద్దేశంతో ఆ పాటలో నటించానని పూజా హెగ్డే చెప్పినట్టు ఉన్నారు. అదే సమయంలో ఛాన్స్ వస్తే శ్రీదేవి బయోపిక్ లో తప్పకుండా నటిస్తానని చెప్పిన పూజ.. ఎవరి బయోపిక్ లో అయినా నటించడం తనకు ఇష్టమేనని తెలిపారు. ప్రస్తుతం పూజ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారగా.. ఇప్పుడు కొత్త చర్చ మొదలైంది. శ్రీదేవి బయోపిక్ లో పూజ నటిస్తే ఆమె కూతుళ్లు ఊరుకుంటారా అని నెటిజన్లు అంటున్నారు. ఛాన్స్ వస్తే వాళ్ళు నటిస్తారు గానీ.. పూజకు ఎందుకు అవకాశం ఇస్తారని కామెంట్లు పెడుతున్నారు. అది ఒక రకంగా నిజమని చెప్పాలి. ఎందుకంటే శ్రీదేవి వారసురాళ్లు జాన్వీ కపూర్, ఖుషి కపూర్ ఇప్పటికే హీరోయిన్స్ గా తమ కెరీర్ ను కొనసాగిస్తున్నారు. వైవిధ్యమైన ప్రాజెక్టులు ఎంచుకుంటూ సినీ ప్రియులను అలరిస్తున్నారు. అందుకే తల్లి బయోపిక్ లో నటించేందుకు రెడీగా ఉంటారు. కాబట్టి శ్రీదేవి బయోపిక్ లో పూజకు ఛాన్స్ రావడం అసాధ్యమేమో. అదే సమయంలో శ్రీదేవి బయోపిక్ పై కొద్ది రోజుల క్రితం ఆమె భర్త బోనీ కపూర్ చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఆమె జీవితం ఎప్పుడూ ప్రైవేట్ గానే ఉండాలని ఆయన అన్నారు. శ్రీదేవి బయోపిక్ తెరకెక్కిస్తానంటే తాను అంగీకరించనని చెప్పారు. తాను జీవించి ఉన్నంత వరకు బయోపిక్ రానివ్వనని వ్యాఖ్యానించారు. మరి శ్రీదేవి బయోపిక్ తెరకెక్కుతుందో లేదో వేచి చూడాలి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.